ఈనాటి

# తెలుగోడు

PRGI-NO-APTEL/25/A2739

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక -126 | బుధవారం 4 ఫిబ్రవరి 2026 | పేజీలు - 8 వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



Ph:8368102842
నాశా క్లినిక్
డా.భానుప్రకాష్ MBBS
సంప్రదించు వేళలు: ఉ.7.30 నుంచి 8.30 వరకు
సా.4 గం.నుంచి రాత్రి.8.30 వరకు
డా.నిహారిక BHMS
సంప్రదించు వేళలు:
ఉ.9 గం. నుంచి సా.5 గం. వరకు
Ph:9704461510
మా మెడికల్స్
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు




## సహనంతోనే విజయం

- విమర్శలు వచ్చినా ఓర్పుతో సహించాం..
- అదే ఇప్పుడు మనలను ముందుకు తీసుకెళ్లింది..
- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోడీ..
- ఎన్‌డిఎ సమావేశంలో మోడీని సన్మానించిన ఎంపిలు..

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**

ఇంతకాలం సహనంగా ఉన్నందువల్లనే అమెరికాతో వాణిజ్య ఒప్పందం అమనకు అనుకూలంగా మారిందని ప్రధాని మోడీ అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక ముందడుగగా ఆయన అభివర్ణించారు. ఎన్ని విమర్శలు వచ్చినా తట్టుకుని ఓర్పుతో ఓపిక పట్టామని అన్నారు. అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని(ట్రేడ్ డీల్) 'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న భారత దేశ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్, అమెరికా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ కారణంగా ఇరు దేశాల పరస్పర సుంకాలు ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గాయని వెల్లడించారు. ప్రపంచ వ్యవహారాల్లో, సమతుల్యతను కాపాడుకోవడంలో భారత దేశ పాత్ర మరింత పెరుగుతుందని ఎన్డీఏ ఎంపీలతో ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో కొంతమంది తీవ్ర నిరాశకు గురయ్యారని ప్రతిపక్ష పార్టీలను

మిగతా.. 2లో

## ట్రంప్ వత్తిడికి ప్రధాని తలొగ్గారు

మోడీ అమెరికాకు అమ్ముడు పోయారు

ఆదాని కేసులో మోడీకి భయం పట్టుకుంది

అమెరికా ట్రేడ్ డీల్‌పై రాహుల్ విమర్శలు



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**

అమెరికా, భారత్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధాని మోదీ అమ్ముడుపోయి నట్లు పేర్కొన్నారు. ట్రంప్ వత్తిడికి (మిగతా 2లో)

## దేశ ఆర్థిక వ్యవస్థకు గేమ్ ఛేంజర్

అమెరికా ట్రేడ్ డీల్‌పై టిడిపి ఎంపి సానా సతీశ్

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**



అమెరికా పన్నుల తగ్గింపు దేశ ఆర్థిక వ్యవస్థకు 'గేమ్ ఛేంజర్' అని టీడీపీ రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ మరో చరిత్రాత్మక ఆర్థిక విజయాన్ని సాధించిందని అన్నారు. భారత్– అమెరికా ట్రేడ్ డీల్ ప్రధాని (మిగతా 2లో)



## తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ సూత్రధారులు బైటికి రావాల్సిందే..!

- తిరుమల లడ్డూ కల్తీపై కేబినెట్ కీలక నిర్ణయం..
- అసలు సూత్రధారులను తేల్చేందుకు విచారణ కమిషన్..
- కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించాలని తీర్మానం..
- ఎన్‌డీడీబీ నివేదికలో యానిమల్ ఫ్యాట్ ఉందని తేలిందని సిఎం చెప్పారు..
- కేబినెట్ లో మంత్రులు..

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. అసలు సూత్రధారులను తేల్చేందుకు విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మూడు గంటలపాటు కొనసాగిన క్యాబినెట్ భేటీలో సిట్ నివేదికపైనా చర్చ జరిగింది. ఆ నివేదికలో పాత్రధారులపైనే చర్యలకు సిట్ సిఫార్సు చేసిందని అభిప్రాయపడింది. సిట్ విచారణ, ఛార్జ్‌షీట్, ప్రభుత్వానికి సమర్పించిన అంశాల్లో తేడాలను మంత్రివర్గం గుర్తించింది. ఈ మూడింటిపై అధ్యయనం చేసి వాస్తవాల సమర్పణకు కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విచారణలో ఉన్న వాస్తవాలు ఛార్జ్‌షీట్‌లో ఎందుకు నమోదు చేయలేదనే దానిపై సమావేశంలో చర్చ జరిగింది. సిట్ నివేదికలోని లోపాలను సరిచేసి, అసలు సూత్రధారులను కనుగొనేందుకు కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించాలని కేబినెట్ నిర్ణయించింది. అప్పట్లో పర్చేస్ కమిటీకి సభ్యులు కాని భూమన కరుణాకర్ రెడ్డిని ప్రత్యేక ఆహ్వానితుడిగా పిలిచారని సీఎం చంద్రబాబుకు మంత్రులు వివరించారు. అయితే, ఆనాడు కమిటీ సభ్యులుగా ఉన్న తనను, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని పిలవలేదని మంత్రి పార్థసారథి చెప్పారు. రసాయనాల మిశ్రమం కలిసిన లడ్డూలను అయోధ్యకు కూడా పంపారని కేబినెట్‌లో అధికారులు పేర్కొన్నారు. నెయ్యి టెండర్ నిబంధనలను మార్చడంపైనా

మిగతా.. 2లో

## రెడ్‌బుక్ రాజ్యాంగం

- దాడులు, అక్రమ కేసులు పెరిగాయి..
- పార్లమెంట్ ఆవరణలో వైకాపా ఎంపిల నిరసన..
- రాష్ట్రపతి పాలన విధించాలని ఎంపిల డిమాండ్..



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**

కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు లక్ష్యంగా దాడులు, అక్రమ కేసులు పెరిగిపోయాయని వెరసి శాంతి భద్రతలు విఫలమయ్యాయని వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పార్లమెంటు ఆవరణంలో ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఏపీలో కూటమి ఆటవిక పాలనను వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ ఎదుట ధర్నా చేపట్టింది. మంగళవారం ఉదయం వైఎస్సార్‌సీపీ ఎంపీలు ప్లకార్డులతో ఆందోళనకు దిగారు. ఏపీ శాంతి భద్రతల వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని.. అవసరమైతే రాష్ట్రపతి పాలన విధించాలని నినాదాలు చేశారు. ఇళ్లు, కార్లు తగులబెట్టడం, తప్పుడు కేసులు నమోదు చేసి వేధించడం వంటి దుశ్చర్యలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ పాలనకు బదులు సొంతంగారూపొందించుకున్న 'రెడ్ బుక్ రాజ్యాంగం'ను అమలు చేస్తున్నట్లుగా పరిస్థితి మారిందని, (మిగతా 2లో)

## సంయమనంతో టిడిపి శ్రేణులు

- రెచ్చగొట్టినా రెచ్చిపోకుండా బాబు కంట్రోల్..
- వైసిపి ఉచ్చులో పడకుండా చూసుకుంటున్నాం..
- హోంమంత్రి వంగలపూడి అనిత..




**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనకు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనకు ఎలాంటి పొంతన లేదని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. మంగళవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గత రెండు రోజుల్లో జరిగిన పరిణామాలను ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీ కార్యకర్తల కోపాన్ని అదుపు తప్పకుండా సంయమనం పాటించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. నాయకులకు వాస్తవాలను వివరించి, రాష్ట్రాభివృద్ధి లక్ష్యాలను గుర్తుచేసి.. వైసీపీ ఉచ్చులో పడకుండా నియంత్రించామన్నారు హోంమంత్రి. టీడీపీ కార్యకర్తలను గత 20 నెలలుగా పూర్తి అదుపులో పెట్టాం కాబట్టే రాష్ట్రంలో మంచి వాతావరణం నెలకొందని తెలిపారు. కార్యకర్తల కడుపు మంటను అర్థం చేసుకున్నప్పటికీ, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా సరైన (మిగతా 2లో)

## తిరుమల పవిత్రతను దెబ్బ తీసిన వారిని వదిలేది లేదు

కేబినేట్‌కు ముందు ఎన్‌డిఎ నేతలతో చంద్రబాబు భేటీ



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**

తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం కల్తీ వివాదంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన కార్యాచరణను ముమ్మరం చేసింది. కేబినెట్ సమావేశానికి ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన నివాసంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలతో కీలక భేటీ నిర్వహించారు. శ్రీవారి ప్రసాదం పవిత్రతను దెబ్బతీసిన వారిని వదిలే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా (మిగతా 2లో)

## చంద్రబాబు, జగన్ ఇద్దరూ మోడీ తొత్తులే

ఉపాధిహామీ పరిరక్షణ యాత్రలో వైయస్ షర్మిల



**కొత్తచెరువు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**

సత్యసాయి జిల్లాలో కొనసాగుతున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతు న్నాయని, వాటికి వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. గడిచిన ఏడాది కాలంలోనే రాష్ట్రంలో పద్దెనిమిది లక్షల ఉపాధి హామీ జాబ్ కార్డులు తొలగించారని షర్మిలా రెడ్డి ఆరోపించారు. వైఎస్సార్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో రాష్ట్రంలో ఒక కోటి పది లక్షల జాబ్ కార్డులు (మిగతా 2లో)

## చంద్రబాబు, లోకేష్ ప్రోద్బలంతోనే దాడులు

- గుంటూరు విజయవాడ ఎంపీల నేతృత్వంలో దాడులు..
- పోలీసుల సమక్షంలోనే పెట్రోల్ బాంబులు..
- నిందితులతోనే ఏసీపీలు ముచ్చట్లు...
- దాడులకు పాల్పడినవారిపై నామమాత్రపు కేసులు..
- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడులా...
- మాజీ మంత్రి పేర్ని నాని..

**తాడేపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**

చంద్రబాబు, లోకేష్ ఆలోచనల మేరకే మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై దాడులు జరిగాయని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దిగజారిపోయిందని, ఉద్దేశపూర్వకంగానే ఆటవిక చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. గుంటూరు, విజయవాడ ఎంపీల నేతృత్వంలో గూండాలు, కిరాయి మనుషులు, గంజాయి బ్యాచ్‌ను దాడులకు దింపారని పేర్కొన్నారు. పెట్రోల్ బాంబులు విసరడంలో శిక్షణ పొందిన వారితోనే జోగి రమేష్ ఇంటిపై దాడి చేయించారని తెలిపారు. పోలీసుల సమక్షంలోనే వందల మంది గుంపుగా చేరి విధ్వంసం సృష్టించినా ఒక్కరినీ అడ్డుకోలేదని విమర్శించారు. అసాంఘిక శక్తులను నియంత్రించాల్సిన పోలీసులే ఈ దాడులకు అండగా నిలిచారని ఆరోపించారు. జోగి రమేష్ ఇంటిపై దాడికి నాయకత్వం వహించిన వారితో ఏడీసీపీ గుణ్ణం రామకృష్ణ చర్చలు జరపడం ఏమిటని ప్రశ్నించారు. టీడీపీ గూండాలు పోలీసును కిందపడేసి దాడి చేసినా వారిని పట్టించుకోకపోవడం ఏ విధమైన పోలీసింగ్ అని నిలదీశారు. ట్రైన్డ్ కిరాయి మూకలే పెట్రోల్ బాంబులు విసరగలరని, మాజీ మంత్రికే ఇలాంటి పరిస్థితి ఉంటే సామాన్యుల పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. దాడులకు కొందరు అధికారులు



అండగా ఉండటాన్ని చూసి కింది స్థాయి సిబ్బంది కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రేపోమాపో రిటైర్ అయ్యే అధికారి ఇలా దిగజారడం బాధాకరమన్నారు. జనం గుమిగూడినప్పుడు లాఠీఛార్జ్ చేయకుండా పోలీసులు ఏం చేశారని ప్రశ్నించారు. జోగి రమేష్ ఇంటిపై దాడి చేస్తామని టీడీపీ సోషల్ మీడియాలో ముందే పోస్టులు పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. వైఎస్సార్సీపీ పోస్టులే కనిపిస్తాయా? టీడీపీ పోస్టులు కనిపించవా? అంటూ పోలీసులనుప్రశ్నించారు. ఏసీపీ దుర్గారావు నిందితులతో ముచ్చటించడం (మిగతా 2లో)

## మాజీ మంత్రి కాకాణికి నోటీసులు



- చంద్రబాబు, సోమిరెడ్డిపై దుర్భాషలు..
- నెల్లూరు రూరల్, పొదలకూరు, మనుబోలు పోలీస్ స్టేషన్లలో కాకాణిపై కేసులు..
- ఎఫ్ఐఆర్‌లో ఏ అంశం ఉందనేది స్పష్టత లేదన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి..

**నెల్లూరు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**

మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిపై మరోమారు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు అధికారులు నోటీసులు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో పరుష పదజాలంతో దుర్భాషలాడిన ఆరోపణలపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో నెల్లూరు రూరల్, పొదలకూరు, మనుబోలు పోలీస్ స్టేషన్లలో కాకాణిపై కేసులు నమోదయ్యాయి. సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే సోమిరెడ్డి తల్లిదండ్రులపైనా కాకాణి దుర్భాషలాడారు. ఈ నేపథ్యంలో పోలీసులు మంగళవారం కాకాణి నివాసానికి వెళ్లి, ఆయనతో మాట్లాడిన అనంతరం నోటీసులు అందజేశారు. ఈ కేసుల్లో విచారణకు సహకరించాలని, అవసరమైన వివరాలు అందించాలని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఘటనతో నెల్లూరు జిల్లాలో రాజకీయం మరింత వేడెక్కింది. పోలీసులు నోటీసులు ఇచ్చారని.. సాయంత్రమే విచారణకు రావాలని చెప్పారని మాజీ మంత్రి కాకాణి తెలిపారు. తాను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు గాను విచారణకు పిలిచినట్లు (మిగతా 2లో)



కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
స్థానిక కృష్ణాపురం 10వ రోడ్డులో మంగళవారం సాయంత్రం శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి పర్యటించారు. వార్డు ప్రజల సమస్యలుఅడిగి తెలుసుకున్నారు. పలువురు కాలనీవాసులు సమస్యలను ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ ఉమ్మడి కుటుంబ సభ్యులు, కౌన్సిలర్స్,కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



పతకాలు సాధించిన విద్యార్థులతో కోచ్ మురళీకృష్ణారెడ్డి

## అంతర్జాతీయ స్థాయిలో సైబుకాన్ గోజుర్యూ విద్యార్థులకు 7 స్వర్ణ పతకాలు

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
అంతర్జాతీయ స్థాయిలో సైబుకాన్ గోజుర్యూ విద్యార్థులకు 7 స్వర్ణ పతకాలు సాధించి అనంత కీర్తిని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లారు. మహిర షోటోకాన్ కరాటే డో ఇండియా నిర్వహించిన తొమ్మిదవ ఆల్ స్టైల్స్ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ 2026 విశాఖపట్నంలోని స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో జరిగింది. ఈ సందర్భంగా కోచ్ వి. మురళీకృష్ణారెడ్డి బ్లాక్ బెల్ట్7వ డాన్,జపాన్ మాట్లాడుతూ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ నటుడు సుమన్ తల్వార్, పశ్చిమగోదావరి మీూూ గణబాబు హాజరై ప్రారంభించారు అన్నారు. ఈ పోటీలలో భారత్‌తో పాటు శ్రీలంక, భూటాన్, మలేషియా, ఇంగ్లాండ్, నేపాల్, బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్, మయన్మార్, సౌదీ అరేబియా, నైజీరియా నుంచి సుమారు 1500 మంది క్రీడాకారులతో పాటు అనంతపురం సైబుకాన్ గోజుర్యో కరాటే అండ్ కబుడో స్కూల్‌కు చెందిన విద్యార్థులు కటా, కుమితే విభాగంలో జ్యోత్ సాయి ప్రశాంత్, ప్రియదర్శిని బాయి, సాయి సిద్దార్థనాయక్, సుదీప్ రెడ్డి, సాయంశ బాబా, సుజన్, నస్రాబీ, మొయినుద్దీన్, నిశాంత్ రుద్ర పాల్గొన్నారు. వీరు 7 స్వర్ణ పతకాలు, 2 రజిత పతకాలు , 6 కాంస్య పతకాలు సాధించారు.



యాడికి గ్రామ పంచాయితీ సమావేశంలో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్

## ప్రజా సమస్యలపై సమావేశం

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
యాడికి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ పందు అనురాధ అధ్యక్షతన ప్రజాసమస్యలపై సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీలో పారిశుధ్య సమస్యలు రాబోయే ఎండాకాలంలో నీటి సమస్యల గురించి చర్చించారు. కొంతమంది వార్డు సభ్యులు తమ వార్డుల్లో ఉన్న సమస్యలను లేవనెత్తారు. మార్చి నెలలో జరగబోయే శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు గ్రామ పంచాయితీ నుంచి సహకారాలు అందించడం గురించి చర్చించారు. గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి సాయి అరుణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనురాధ. ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్. కార్యదర్శి అరుణ్ కుమార్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన వార్డు సభ్యులు

## 8 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

**రూ. 10.250 నగదు, 8 సెల్‌ఫోన్లు స్వాధీనం**
**సీఐ.శ్రీనివాసులు**

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
యాడికి మండల పరిధిలోని పుప్పాల గ్రామంలో మంగళవారం 8 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. అందిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో దాడులు చేసి 8 మంది పేకాటరాయుళ్లను అదుపులోని తీసుకున్నామన్నారు. వారి వద్ద నుండి 10.250 రూపాయలతో పాటు 8 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు శ్రీనివాసులు తెలిపారు . మండలంలో ఎక్కడైనా పేకాట ఆడుతున్న వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అస్తవ్యస్తంగా మారిన ఫీజు రీయింబర్స్‌మెంట్

**పేద విద్యార్థుల కలలపై కత్తి..**
**ఉన్నత విద్యారంగంలో అలజడి..**

**సి. షాషావలి**
**తాడిపత్రి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
రాష్ట్రంలోని నిరుపేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఫీజు యింబర్స్‌మెంట్ పథకం పూర్తి అస్తవ్యస్తంగా మారింది. ఒకప్పుడు పేదింటి బిడ్డలకు ఆశాకిరణంగా నిలిచిన ఈ పథకం, నేడు వారి భవిష్యత్తుకే ప్రశ్నార్థకంగా మారుతోంది. బకాయిలు సకాలంలో విడుదల కాకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఆందోళనలో మునిగిపోయాయి.
ఫీజు యింబర్స్‌మెంట్ రాష్ట్రంలో నిరుపేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక ముఖ్యమైన విద్యా ప్రోత్సాహక పథకం. దీని ద్వారా ప్రొఫెషనల్ కోర్సుల ఫీజులో కొంత భాగాన్ని లేదా మొత్తాన్ని ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది. అయితే ఈ పథకం అమలులో బకాయిలు, నిధుల విడుదల వంటి సమస్యలు తరచుగా తలెత్తుతుంటాయి. ఇది విద్యార్థులు తల్లిదండ్రుల ఆందోళనకు కారణం అవుతుంది. ఫీజు రీయంబర్స్మెంట్ అనేది ఒక రకమైన ఆర్థిక సహాయం. దీని ద్వారా విద్యార్థులు చెల్లించిన ట్యూషన్ ఫీజు లలో కొంత మొత్తాన్ని ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది.

**చదువులు గాలిలో దీపంలా..**
గత ఐదేళ్లుగా ప్రభుత్వం ఇచ్చిన భరోసాతో ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరిన వేలాది మంది విద్యార్థులు ప్రస్తుతం అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. విద్యా సంవత్సరం దాదాపు సగం పూర్తైనప్పటికీ ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలపై స్పష్టత లేకపోవడం ఆందోళనను మరింత పెంచుతోంది. ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు



రాకపోవడంతో కళాశాలలు విద్యార్థులపై ఫీజుల ఒత్తిడి పెంచుతున్నాయి. దీంతో తల్లిదండ్రులు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యార్థుల చదువులు గాలిలో దీపంలా

**ఫీజు డబ్బులు కట్టమని ఒత్తిడి..**
జిల్లా కేంద్రంలోని ఓ కళాశాల యాజమాన్యం విద్యార్థులను ఫీజు డబ్బులు కట్టమని అల్టిమేటం జారీ చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ రావడం లేదని, వారంలో ఫీజు డబ్బులు కట్టాలని హుకుం జారీ చేయడంతోఏమిచేయాలోనని విద్యార్థులు అయోమయ స్థితిలో పడ్డారు.

**ఫీజులు కట్టండి, లేకపోతే సర్టిఫికెట్లు లేవు..**
ఫైనల్ ఇయర్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలంటే



బకాయిలు చెల్లించాలంటూ ప్రైవేట్ కళాశాలలు షరతులు విధిస్తున్నాయి. ఫలితంగా ఉద్యోగాలు వచ్చినా సర్టిఫికెట్లు లేక చేరలేని దుస్థితి నెలకొంది. కొన్ని కళాశాలల్లో విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు తాకట్టు పెట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది విద్యార్థుల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

**తల్లిదండ్రులపై అప్పుల భారం..**
ఇంటికి దూరంగా ఉంటూ హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ప్రభుత్వం నుంచి వచ్చే ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి భత్యంపై ఆధారపడి చదువుతున్న కుటుంబాలపై ఒక్కసారిగా వేల రూపాయల భారం పడింది. పేద కుటుంబాలకు ఇది తట్టుకోలేని పరిస్థితిగా మారింది. చదువు కోసం అప్పులు చేస్తున్నాం కానీ ప్రభుత్వం ఎప్పుడు చెల్లిస్తుందో తెలియదు అంటూ తల్లిదండ్రులు వాపోతున్నారు.

**ప్రైవేట్ కళాశాలల సంక్షోభం..**
ప్రైవేట్ ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని యాజమాన్యాలు చెబుతున్నాయి. ప్రభుత్వం నుంచి బకాయిలు విడుదల కాకపోవడంతో కళాశాలల నిర్వహణ పూర్తిగా కుంటుపడింది. ఉపాధ్యాయుల జీతాలు, ప్రయోగశాలల నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన అన్నీ ప్రశ్నార్థకంగా



మారాయి. బ్యాంకులు అప్పులు ఇవ్వడం లేదని, ఆస్తులు అమ్మినా మార్కెట్‌లో సరైన ధరలు రావడం లేదని యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

**వేల కోట్ల బకాయిలు... పెరుగుతున్న అసంతృప్తి..**
2023-24 విద్యా సంవత్సరంలో ఎన్నికల ముందు వైసీపీ ప్రభుత్వం ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు పూర్తిగా చెల్లించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 25 శాతం మాత్రమే చెల్లించి మిగిలిన 75 శాతం పెండింగ్‌లో ఉంచినట్లు సమాచారం.
ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, బకాయిలు రూ.6,400 కోట్ల నుంచి రూ.7,800 కోట్ల వరకు ఉన్నాయని అంచనా. దాదాపు 20 నెలలు గడిచినా పూర్తి స్థాయిలో నిధులు విడుదల కాకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**హామీలు మరిచారా..**
యువగళం పాదయాత్రలో భాగంగా అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్, పూర్తిగా చెల్లిస్తామని ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. వేలాది మంది విద్యార్థుల భవిష్యత్‌కు కీలకమైన ఈ పథకాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**కోర్టు గడప తొక్కనున్న యాజమాన్యాలు...**
బకాయిలు పెరిగిపోతుండటంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కోర్టును ఆశ్రయించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే న్యాయపరమైన చర్యలకు వెళ్తామని వారు హెచ్చరిస్తున్నారు.

**ప్రభుత్వానికి తుది వినతి..**
ఫీజు రీయింబర్స్‌మెంట్, అనేది దానం కాదని, పేద విద్యార్థుల హక్కుయని విద్యార్థులు, తల్లిదండ్రులు స్పష్టం చేస్తున్నారు. వెంటనే బకాయిలు విడుదల చేసి విద్యార్థుల చదువులు, కళాశాలల భవిష్యత్‌ను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# కుష్ఠువ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం కృషి

**డాక్టర్ సుధాకర్ ..**

**పామిడి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
కుష్ఠువ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తూనే ఉచితంగా వైద్యం అందిస్తోందని ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. వ్యాధిగ్రస్తులను చులకనగా చూడకుండా వారితో ఆప్యాయంగా మాట్లాడటం వల్ల వారిలో ఆత్మస్థైర్యం కలుగుతుందని అన్నారు. మండల పరిదిలోని ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కుష్ఠువ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.



వ్యాధిగ్రస్తుడికి పాదరక్షలు అందజేస్తున్న దృశ్యం



కుష్ఠువ్యాధిపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ ప్రతి పంచాయతీని కుష్ఠు రహిత సమాజంగా తయారు చేయాలని పిలుపునిచ్చారు.
డిపిఎంఓ రామచంద్ర మాట్లాడుతూ పోలియో, మసూచిని నిర్మూలించినట్లే కుష్ఠు వ్యాధిని ముందస్తు జాగ్రత్తలతో తరిమి కొట్టవచ్చన్నారు. సూపర్వైజర్ శ్రీరాంరెడ్డి మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చలు, ముఖం, చెవులు, ఛాతీపై మచ్చలు, కనురెప్పలు రాలిపోవడం, ముక్కు దూలం కుంగిపోవడం, చేతులు, పాదాల్లో పుండ్లు వంటి లక్షణాలు కుష్ఠు వ్యాధిగా అనుమానించవచ్చని తెలిపారు. అనంతరం కుష్ఠు వ్యాధిగ్రస్తులకు పాదరక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మహత్యకు పాల్పడిన నరేంద్ర కుమార్

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**తాడిపత్రి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
స్థానిక వైఎస్ఆర్ సర్కిల్ సమీపంలో ఒక కిరాణా షాపులో మంగళవారం గరండాలకు నరేంద్ర కుమార ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినాడు. వ్యాపార సముదాయంలో ఈ సంఘటన జరగడంతో స్థానికులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఘటనపై సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నరేంద్ర కుమార్ ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులా లేక వ్యక్తిగత కారణాలా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# గొర్రెల సంతను మరోచోటుకి తరలించండి

**ఎమ్మార్పీఎస్ నాయకులు..**

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
యాడికి మండల కేంద్రం కోన రోడ్డులో ప్రతి సోమవారం నిర్వహించే గొర్రెల సంతను మరోచోటికి మార్చాలని కోరుతూ తహసీల్దార్ ప్రతాపరెడ్డికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాత కుట్ల బాలు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోన రోడ్డు నందు జరిగే ప్రతి సోమవారం గొర్రెల సంత వల్ల ఆ దారి పై పయనించే



తహసీల్దార్ ప్రతాప్ రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బాలు నాయకులు



యాడికి కోన రోడ్డులో గొర్రెల సంత నిర్వహణతో ప్రజలు ఇబ్బందిపడుతున్న దృశ్యం

వాహనాలతో పాటు గ్రామస్తులు, ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నట్లు , ఈ సమస్యపై పలుమార్లు తాసిల్దార్ ప్రతాపరెడ్డి నకు వినతిపత్రం అందజేసినట్లు వారు గుర్తు చేశారు. అయినా ఇప్పటివరకు స్పందన లేదదన్నారు. కత్తిమాన్ పల్లి, ఓబులాపురం, కోన ఉప్పలపాడు, చంద్రయని పల్లి, రామన్న గుడిసెలు, రెడ్డివారి గుడిసెలు ఈ గ్రామాల ప్రజలు పాఠశాలలు కళాశాలలు వెళ్లే విద్యార్థులు ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రజలకు ఇబ్బంది లేని చోట అందరికి సౌకర్యమైన చోట గొర్రెల సంత ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాత కుట్ల బాలు.చిరంజీవి. చిన్న ఏసు తదితరులు పాల్గొన్నారు.

## గాలిమరల బ్యాటరీల దొంగల అరెస్ట్

**3.28 లక్షలు రికవరీ..**

**బెళగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
బెళుగుప్ప మండల పరిధిలోని సుజాలన్ గాలిమరలకు అమర్చిన బ్యాటరీల చోరీ కేసులో మంగళవారం ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసి వారి నుంచి 3.28 లక్షలు రికవరీ చేసినట్లు యస్ఐ శివ తెలిపారు. పోలీసులు అందించిన వివరాల మేరకు 2025 డిసెంబర్ నెలలో మండలం లో వివిధ సుజిలాన్ కంపెనీ గాలి మరలకు అమర్చిన 83బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. కంపెనీ లో సూపర్వైజర్ రామలింగ పోలీసులకు పిర్యాదు చేశారు. దింతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీ పుటేజీలను పరిశీలించగా ఆవులెన్న కు చెందిన రమేష్, శీర్పి కి చెందిన రాజశేఖర్ లు బ్యాటరీలను అపహరించినట్లు తేలింది.కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.నిందితులు రమేష్, రాజశేఖర్ లు చోరీ చేసిన బ్యాటరీలను హైదరాబాద్ లో అమ్మినట్లు పోలీస్ విచారణలో తేలింది. వారిని విరుపాపల్లి క్రాస్ వద్ద అరెస్ట్ చేసి వారి వద్దనుంచి 3.28 లక్షలు రికవరీ చేసి కోర్టు కు హాజరు పరిచినట్లు యస్ఐ శివ వెల్లడించారు.



లక్షుంపల్లి గ్రామంలో స్వచ్ఛరథంపై ప్రజలకు అవగాహన కలిగిస్తున్న కార్యదర్శి సురేష్

## స్వచ్ఛరథంపై అవగాహన

**పంచాయతీ కార్యదర్శి సురేష్..**

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
యాడికి మండలం లక్ష్మంపల్లి గ్రామంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శి సురేష్ సచివాలయ సిబ్బంది స్వచ్ఛ రథంపై గ్రామాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వం చేపట్టనున్న పొడి చెత్త సేకరణ స్వచ్ఛ రథంపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు.
మంగళవారం గ్రావమానికి స్వచ్ఛ రథం వచ్చిందని ప్రజలు పొడి చెత్త వేసి వాటికి తగట్టుగా వస్తువులు తీసుకోవచ్చని వాటి వివరాలను ప్రజలకు వివరించారు. గ్రామాలలో ఇంటి పన్ను, కుళాయి పన్ను చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి సురేష్. సచివాలయ సిబ్బంది స్వచ్ఛరథం చాంద్ బాషా పాల్గొన్నారు.



లక్షుంపల్లి గ్రామంలో స్వచ్ఛరథంపై ప్రజలకు అవగాహన కలిగిస్తున్న కార్యదర్శి సురేష్

## నేడు పేలుబండలో కురుక్షేత్రం నాటక ప్రదర్శన

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
మండల పరిధిలోని పేలుబండ గ్రామంలో బుధవారం రాత్రి కన్నడ పౌరాణిక కురుక్షేత్రం నాటకం ప్రదర్శించనున్నట్లు కురుక్షేత్ర నాటక మండలి సభ్యులు తెలిపారు. నాటకం చూడడానికి కళాభిమణులు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.


ప్రత్యేక పూజలు చేయిస్తున్న నాయకులు

## పట్టాదారు పాసు పుస్తకాలలో పొరపాట్లకు తావివ్వద్దు

### ధర్మవరం ఆర్డీవో మహేష్ ..

**బత్తలపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
భూ సర్వే జరిగిన గ్రామాలలో రైతులకు నూతనంగా పంపిణీ చేస్తున్న పట్టాదారు పాసుపుస్తకాలలో పొరపాటులకు తావివ్వకుండా చర్యలు తీసుకోవాలని ధర్మవరం ఆర్డీవో మహేష్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గరిశనపల్లి గ్రామంలో జరుగుతున్న భూ రీసర్వే మార్చి నెల లోపు పూర్తి కానున్న నేపథ్యంలో ధర్మవరం ఆర్డీవో మహేష్ మండల అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించారు.రీ సర్వే పూర్తి అయిన వెంటనే రైతులకు పంపిణీ చేయనున్న రాజముద్రతో గల పట్టాదారు పాస్ పుస్తకములో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందస్తుగా డ్రాఫ్ట్ పట్టాదారు పాసు పుస్తకములను రికార్డులు తనిఖీ చేశారు.రైతుల ఇళ్ల దగ్గరకు వెళ్లి వారి యొక్క భూమి వివరాలు,వారి వ్యక్తిగత విషయాలు రైతులకు వినిపించి వాటిలో పొరపాట్లు సరిదిద్దడానికి గాను గ్రామ రెవెన్యూ అధికారులు,గ్రామ సర్వే అధికారులు పరిశీలన చేశారు. గరిశలపల్లి రెవెన్యూ పొలంలో సంబంధిత రైతులు గరిశలపల్లి, జలాలపురం, నెత్తివారంపల్లి, మర్రిమేకలపల్లి గ్రామాలలో రెవెన్యూ అధికారులు గ్రామ సర్వేయర్లును టీమ్ గా వేసి ప్రతి ఒక్క రైతుకు సంబంధించిన డ్రాఫ్ట్ పాసుబుక్ యొక్క సమాచారం వినిపించి అందులో పొరపాట్లను సరిచేస్తున్నారు. ఈ సర్వే వివరాలకు గరిశలపల్లి రైతులు సహకరించాలని ఆర్డీవో సూచించారు. ఆర్డిఓ వెంట తహసీల్దార్ స్వర్ణలత,డిప్యూటీ తహసీల్దార్ షణ్ముఖ కుమార్ యాదవ్, మండల సర్వేయర్ జోసెఫ్, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు ఉన్నారు.


రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు సేకరిస్తున్న ఆర్డీవో మహేష్


పూజా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

## ఘనంగా కొల్లాపురి మహాలక్ష్మి జ్యోతుల ఉత్సవాలు

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
మండల పరిధిలోని గ్యారగొండనపల్లి గ్రామంలో మంగళవారం కొల్లాపూరి మహాలక్ష్మి కి జ్యోతుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా కొల్లాపురి మహాలక్ష్మి జాతర ఉత్సవాలకు సోమవారం సాయంత్రం రత్నగిరి నుంచి అమ్మవారిని వివిధ రకాల పూలు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి మేళ తాళాలతో మంగళ వ్యాయిద్యాల నడుమ ఊరేగింపుగా గ్యారగొండనపల్లి గ్రామానికి తీసుకొచ్చారు. మంగళవారం అమ్మవారికి మహిళలు భక్తి శ్రద్దలతో జ్యోతులను అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, గుండుమలచంద్రప్ప, ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ,జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు,కుమార స్వామి,జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శివకుమార్,జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కె ఎన్ రమేష్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కేంచుయాదవ్, సీనియర్ టీడీపీ నాయకులు శ్రీనివాస్ ఆచార్, పాల్గొన్నారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## దుర్గాదేవి ఆలయ ప్రారంభోత్సవం

### రాష్ట్ర కన్వీనర్ వివిం పాండురంగప్ప ..

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
మడకశిర నియోజకవర్గం ఎస్ రాయపురం గ్రామంలో వెలిసిన దుర్గాదేవి అమ్మవారి ఆలయ ప్రారంబోత్సవంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికర సమితి కన్వీనర్ వి.ఎం. పాండురంగప్ప పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితో పాటు మండల బి సి సెల్ ప్రధాన కార్యదర్శి రవి పాల్గొన్నారు వీరికి గ్రామస్థులు ఆలయ కమిటి సభ్యులు సన్మానం చేశారు.


నాయకులను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

## ఘనంగా గురుకుల పాఠశాల వార్షికోత్సవం

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

**తనకల్లు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
తనకల్లు మండల పరిధిలోని సిజి ప్రాజెక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సాధియా సమీన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల చరిత్రలో ఇలాంటి వేడుక నిర్వహించడం ఇదే తొలిసారి అని సంతోషం వ్యక్తం చేసారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సత్సంబంధాలు పెరుగుతాయన్నారు. పిల్లలు చదువుపై పరస్పర అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. వార్షికోత్సవం జ్ఞాపకాలు పదిలం చేస్తూ భవిష్యత్తుకు ప్రేరణనిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహుమతి ప్రదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.


పోటీల్లో బహుమతులు గెలుచుకున్న విద్యార్థినులు


సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న విద్యార్థినులు


అమరాపురం బస్టాండ్ ప్రాంతంలో సిఐటియు ఆధ్వర్యంలో మానవహారం ఏర్పాటుచేసిన అంగన్వాడీ కార్యకర్తల

## మృతుని కుటుంబానికి బిజెపి నేతల సంతాపం

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
మడకశిర నియోజకవర్గం పరిధిలోని నాగో నల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షులు రమేష్ తండ్రి మంగళవారం మృత్యువాత పడడంతో బిజెపి సీనియర్ నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్ వారి ఆత్మకు శ్యా0తిచేకూరలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని ఆకాక్షించారు. మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మడకశిర సింగల్ విండో డైరెక్టర్ ఎస్ చంద్రశేఖర్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ఆర్ హనుమంతరాయప్ప హనుమంతరాయప్ప మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ చంద్రశేఖర్ సీనియర్ నాయకులు మెలవాయి నాగరాజు పాల్గొన్నారు.


పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు

## క్రికెటర్ దీపిక కృషితో తంబాళహట్టికి రోడ్డు మంజూరు

### పనుల ప్రారంభానికి శ్రీకారం..

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
భారత అంధుల మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ కుమారి దీపిక ప్రతేక కృషితో తంబాళ హట్టికి కోట్లాది నిధులు మంజూరయ్యాయి. అంధుల మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ కుమారి దీపిక నేతృత్వంలోని భారత జట్టు అంధుల క్రికెట్ టి 20 ప్రపంచ కప్ సాధించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉప ముఖ్య మంత్రి కె. పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కెప్టెన్ దీపిక ను ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో దీపిక తన స్వంత గ్రామమైన తంబాళహాట్టికి రోడ్డు సౌకర్యం లేదని దయచేసి కొత్త రోడ్డు మంజూరు చేయాలని డిసిఎం పవన్ కళ్యాణ్‌ను అభ్యర్థించగా తక్షణమే మంత్రి తంబాళహాట్టికి రోడ్డు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ నేపథ్యంలో అమరాపురం మండలం హేమావతి పంచాయతీ తంబాళహట్టి గ్రామానికి హేమావతి కర్నాటక బార్డర్, గుణేహళ్లి నుంచి రోడ్డుకు రూ 6.20 కోట్లు మంజూరు అయ్యాయి. రోడ్డు పనులకు మంగళవారం పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దేవగానపల్లి ఇ. కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, స్థానిక సీనియర్ నాయకులు రామచంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


తంబాలహట్టి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన పి.ఆర్. ఈ. ఈ. మురళి, డి. ఈ.ఈ వెంకటేశులు, మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు

## ఐసిడిసిలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలని నిరసన

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాల్లో పనిచేసే సిబ్బందికి రాష్ట్ర బడ్జెట్లో అధికంగా నిధులు కేటాయించడంతోపాటు జీతాలు పెంచాలని అంగనవాడి కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం అమరాపురం రెవెన్యూ చావడి, పంచాయతీ కార్యాలయం ముందు భాగంలో సిఐటియు ఆధ్వర్యంలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఇప్పటివరకు అనేకసార్లు జీతాలు పెంచాలని ఆందోళన చేసిన ప్రభుత్వాల నుంచి స్పందనలేదని వాపోయారు. మిగతా ఉద్యోగులకు సమానంగా నిధులు నిర్వర్తిస్తున్న జీతాలు మాత్రం పెరగడం లేదని ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాన్ని ఉగ్రుతం చేస్తామని అంగన్వాడీ కార్యకర్తల సంఘం లీడర్ నాగమణి, అనసూయ అంగన్వాడీ కార్యకర్తలు కళావతి,, రాజమ్మ,, రేణుక,, కావ్య, జ్యోతి, తదితరులు తెలిపారు.

## ప్రేరణ ఉత్సవం 2026కు ఎంపికైన జవహర్ నవోదయ విద్యార్థులు

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
ప్రేరణ ఉత్సవం 2026లో భాగంగా నేను ప్రేరణకు ఎందుకు ఎంపిక కావాలి, భారతదేశం పట్ల నా దృష్టి 'వికసిత్ భారత్ అనే అంశంపై జిల్లాస్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలకు జవహర్ నవోదయ విద్యార్థులు బి.దీక్షత,కె. అమృత్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పి.మస్తాన్ ఖాన్, గైడ్ టీచర్ బి.షబ్బీర్ తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపికైతే గుజరాత్‌లో వదోదరలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభ్యసించిన స్కూల్‌ను సందర్శించే అవకాశం ఉంటుందన్నారు.


పోటీలకు ఎంపికైన జవహర్ నవోదయ విద్యార్థులు

## శుభకార్యంలో పాల్గొన్న నాయకులు

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
మండల పరిధిలోని గౌడనకుంట గ్రామంలో డీలర్ నాగరాజు చెల్లెలు వివాహ రిసెప్షన్ లో మండల్ సింగల్ విండో అధ్యక్షులు గణేష్, డీలర్ సంగం అధ్యక్షులు తిప్పేస్వామి నాగోనపల్లి మంజునాథ్ రఘునాథ్ సీనియర్ నాయకులు సన్నలింగప్ప జయరాం ఫీల్డ్ అసిస్టెంట్ ప్రదీప్ రెడ్డి జయప్ప రామలింగప్ప ముర్కనప్ప నాయకులు పాల్గొన్నారు.


వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

## పోలీసుశాఖలో క్రమశిక్షణే ప్రాణం

### ఏఆర్ సిబ్బంది శిక్షణ ముగింపు .. జిల్లా ఎస్ పి ఎస్. సతీష్ కుమార్..

**పుట్టపర్తి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
పోలీసు శాఖలో క్రమశిక్షణ, అంకితభావం ఎంతో ముఖ్యమని, సిబ్బంది శారీరకంగా, మానసికంగా అన్ని పరిస్థితులను ఎదుర్కొనేలా తయారు చేయడమే లక్ష్యంగా ప్రతి సంవత్సరం ఏఆర్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పోలీసు అధికారి ఎస్ సతీష్ కుమార్ తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా ఏఆర్ సిబ్బందికి గత నెల ఇరవయ్యవ తేదీ నుంచి ఈ నెల మూడవ తేదీ వరకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పోలీసు అధికారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని విభాగాల నుంచి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. మొత్తం సిబ్బందిలో ఎనభై ఏడు శాతం మంది హాజరు కావడం అభినందనీయమన్నారు. ఈ పదిహేను రోజుల శిక్షణ వల్ల ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు శారీరక దారుఢ్యం పెరిగిందన్నారు.

అలాగే ఆయుధాలను సురక్షితంగా వినియోగించే విధానం, కష్టమైన పరిస్థితులను ఎదుర్కొనేలా ఇచ్చిన శిక్షణ ఎంతో ఉపయోగపడిందన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా ఏఆర్ సిబ్బంది పనితీరు బాగుందని ప్రశంసించారు.

ఎస్కార్ట్ విధుల్లో ఎటువంటి ఫిర్యాదులు రావడం లేదని తెలిపారు. సిబ్బందికి భోజనం, ప్రయాణ ఖర్చుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే అవసరమైన మొత్తాలు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. ఒక్క సిబ్బంది కూడా తన జేబు నుంచి ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు.

వ్యక్తిగత అలవాట్లలో తాను జోక్యం చేసుకోనని, అయితే విధుల్లో తప్పులు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి నెల మూడవ శనివారం ఏఆర్ సిబ్బంది తమ సమస్యలను నేరుగా తనకు అర్జీల రూపంలో అందజేయవచ్చని తెలిపారు.

నూతనంగా ఏర్పడిన జిల్లాలో తాను కూడా కుటుంబంతో కలిసి నివసిస్తున్నానని, ఇక్కడే ఉండి విధులు నిర్వహిస్తే జీవితం ప్రశాంతంగా ఉంటుందని సూచించారు. పరిష్కరించదగిన ప్రతి సమస్యకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. క్రమశిక్షణ, అంకితభావం, శారీరక బలం ద్వారా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సిబ్బందిని ప్రోత్సహించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేలా శిక్షణ ఇచ్చిన ఏఆర్ ఉపాధికారులు, పరిపాలనా అధికారులు, శిక్షకులను అభినందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అన్ని విభాగాల నుంచి మొత్తం రెండు వందల డెబ్బై మూడు మంది సిబ్బంది పాల్గొన్నారు. ఆయుధ వినియోగంలో ప్రతిభ చూపిన పివి రమణ, సి సురేష్, ఎన్ వి నారాయణ, తిరుమలేష్ గౌడ్, సూర్యనారాయణ, పి సుకుమార్, వై బొమ్మన ప్రసాద్, సి నసీర్‌లను జిల్లా పోలీసు అధికారి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఉపాధికారి శ్రీనివాసులు, పరిపాలనా పరిశీలకులు వలి, మహేష్, రవికుమార్, సహాయ పరిశీలకులు ప్రదీప్ సింగ్, వెంకటేశ్వర్లు, ప్రసాద్‌తో పాటు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్పీఎస్ సతీష్ కుమార్



పోలీస్ పెరేడ్ నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా శ్రీ మారికంబా దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
మండల పరిధిలోని ఉదుగూర్ గ్రామంలోనూతనంగా నిర్మించిన శ్రీ గోరలత్తు మారికాంబా దేవి దేవస్థానంలో శ్రీ మారికంబా దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలశ స్థాపన, వాస్తు హోమం, శాంతి హోమం, పుణ్య హోమం, నవగ్రహ పూజ, మృత్యుంజయ హోమం వివిధ రకాల పూజలు అర్చకులు గిరీష్ స్వామి, రామకృష్ణ స్వామి, హేమావతి శ్రీ దత్తాత్రేయ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వర స్వామి నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తాదులకు ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

**నేడు శ్రీ మారి కాంబా దేవి విగ్రహ ప్రతిష్ఠ..**
నూతనంగా నిర్మించిన దేవాలయంలో బుధవారం శ్రీ మారికాంబా దేవి విగ్రహ ప్రతిష్టాపన, హోమం, మృత్యుంజయ హోమం ,అభిషేకం,పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కుబడును తీర్చుకోవాలని వారు కోరారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.


కళాశాలకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు.



కళాశాలకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు. పూజల్లో పాల్గొన్న భక్తులు



ధర్నా చేస్తున్న కార్మికులు

## దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

**కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**

ఈనెల 12వ తేదీ జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి అంజిబాబు కోరారు. మంగళవారం కోసిగి మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం సిఐటియు జిల్లా కార్యదర్శి అంజిబాబు సమక్షంలో ఆశా వర్కర్స్ సమ్మె నోటీసును కోసిగి ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారి ఇబ్రహీం కు అందజేయడం జరిగింది. అదేవిధంగా మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వీఆర్ఏల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అంజిబాబు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా చేసిందని ఆయన విమర్శించారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి వికసిద్భారత్ జి రాంజీ పథకాన్ని తీసుకువచ్చిందని ఈ పథకం వల్ల వ్యవసాయ కూలీలకు పనులు లేక వలసలు పెరుగుతాయని ఆయన అన్నారు .అదేవిధంగా విద్యుత్ సంస్కరణ చట్టాన్ని తీసుకువచ్చి ప్రజల పైన బా రాలు మోపుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వము రైతుల కోసం అని విత్తన చట్టం తీసుకు తీసుకువచ్చింది ఈ చట్టం వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన అన్నారు .కావున ప్రభుత్వం తీసుకువచ్చే ఈ చట్టాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు ఉపాధి కూలీలు రైతులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు లూసమ్మ వరలక్ష్మి లక్ష్మి వీఆర్ఏ సంఘం నాయకులు రాజు శాంతరాజు పురుషోత్తం తిక్కయ్య ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటమ్మ సుజాత తదితరులు పాల్గొనడం జరిగింది.

## మిరప పంటను నాశనం చేసిన గొర్రెల మంద

**రూ.4.50 లక్షల పరిహారం చెల్లిస్తామని ఒప్పుకుని వెనక్కి తగ్గిన గొర్రెల కాపరులు.. న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన రైతు దంపతులు..**

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**

పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో రైతు పంటకు రక్షణ లేకుండా పోతోందనే ఆందోళన కలిగించే ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన రైతు ముక్కరన్న, పార్వతమ్మ దంపతులకు చెందిన మిరప పంటను గొర్రెల కాపరులు తమ గొర్రెల మందతో మేపి తీవ్రంగా నాశనం చేయడంతో బాధిత రైతు దంపతులు ఆర్థికంగా తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. బాధితుల వివరాల ప్రకారం, జాలవాడి గ్రామ శివారులో తమకు మొత్తం మూడు ఎకరాల విస్తీర్ణంలో మిరప పంట సాగులో ఉంది. ఈ క్రమంలో జనవరి 30వ తేదీ మధ్యాహ్న సమయంలో ఒక ఎకరా విస్తీర్ణంలో ఉన్న మిరప పంటలోకి గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు తమ గొర్రెల మందను వదిలారు. దీంతో ఆ పంట పూర్తిగా నాశనం అయి, లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు.



న్యాయం చేయాలని మొరపెట్టుకుంటున్న రైతు దంపతులు

ఈ ఘటనకు కారణమైన వారిగా కురువ మల్లయ్య, నాగప్ప, గుండ నాగన్న, కురువ బసప్ప, బోయ బ్రహ్మయ్య, కురువ ఈరన్న తదితర గొర్రెల కాపరులు ఉన్నట్లు బాధితులు తెలిపారు. ఘటన జరిగిన మరుసటి రోజు జనవరి 31న ఉదయం సంబంధిత గొర్రెల కాపరులు బాధిత రైతు ఇంటికి వచ్చి, తమ గొర్రెల వల్లే పంట నష్టం జరిగిందని అంగీకరించారు. పోలీస్ కేసు పెట్టవద్దని కోరుతూ, పంట నష్టానికి పరిహారంగా రూ.4.50 లక్షలు చెల్లిస్తామని గ్రామ పెద్దల సమక్షంలో ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిపారు. ఈ ఒప్పందానికి గ్రామ పెద్దలు సాక్షులుగా ఉన్నారని పేర్కొన్నారు.

అయితే ప్రస్తుతం ఒప్పందం ప్రకారం పరిహారం చెల్లించకుండా, “మీకు నచ్చిన చోట చెప్పుకోండి” అంటూ దుర్భాషలాడుతూ బెదిరింపులకు దిగుతున్నారని బాధిత రైతు దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. మిరప పంట సాగు కోసం లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి అప్పుల పాలయ్యామని, ఈ నష్టం వల్ల కుటుంబ పోషణ కూడా కష్టంగా మారిందని తెలిపారు. ఈ ఘటనపై రైతు దంపతులు న్యాయం కోసం పెద్దకడబూరు పోలీసు స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు. అధికారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టి, తమకు జరిగిన పంట నష్టానికి తగిన పరిహారం ఇప్పించాలని బాధిత రైతులు కోరారు. గ్రామంలో రైతులకు భద్రత లేకుండా పోతోందనే భయం నెలకొనగా, ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ పైరయ్య ఆంజనేయస్వామి ఆలయానికి రూ.50 వేల విరాళం

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**

కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం బసలదొడ్డి గ్రామ శివారుల్లో వెలసిన వ్యాసరాయ ప్రతిష్ఠిత శ్రీ పైరయ్య ఆంజనేయస్వామి దేవస్థానంలోని రాతశిల తోరణ నిర్మాణానికి కోసిగి గ్రామానికి చెందిన బుల్లి నరసప్ప, బుల్లి ఎల్లమ్మ కుమారుడు విజయ్ కుమార్, ఆయన సతీమణి బుల్లి పల్లవి కలిసి రూ. 50,000 మంగళవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు పరసాని అన్నమయ్య దాత కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దాతలకు స్వామివారి దర్శనం గావించి శేష వస్త్రం కప్పి ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం అందజేశారు. భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు.



శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న దాతలు



పైరయ్య ఆంజనేయ స్వామికి రూ. 50 వేలు విరాళం అందజేస్తున్న దృశ్యం
దాతలకు స్వామివారి చిత్రపటాన్ని అందజేసిన దృశ్యం

## రాయల చెరువు గట్టుకు పెనుముప్పు

**తక్షణ మరమ్మతులు చేపట్టాలి .. ఇరిగేషన్ శాఖ ఈఈకి వినతి..**

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**

పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామ శివారులో ఉన్న రాయల చెరువు గట్టు ప్రమాదకర స్థితికి చేరడంతో ప్రజా భద్రతకు ముప్పు ఏర్పడిందని వైసీపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం వైసీపీ రైతు విభాగం తాలూకా అధ్యక్షులు కేపీ యల్లప్ప, పార్టీ నాయకులు బ్రహ్మయ్య ఆచారి, లింగన్న గౌడ్, బోయ కడుబూరి, గ్రామ రైతులు కలిసి ఆదోనిలోని డివిజన్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాయల చెరువు గట్టుపై ముల్లకంపలు, పెద్ద పెద్ద చెట్లు విపరీతంగా పెరిగిపోయాయని, వాటి వేర్లు గట్టు లోపల లోతుగా విస్తరించడంతో చెరువు నీరు లీకయ్యే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ పరిస్థితి కొనసాగితే గట్టు బలహీనమై ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా చెరువు గట్టు పక్కనే చిన్నతుంబళం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఉండటంతో, గట్టు దెబ్బతినే పరిస్థితి వస్తే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా గ్రామస్తుల ప్రాణ భద్రతకు, ఆస్తులకు భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇది కేవలం గ్రామానికి సంబంధించిన సమస్య కాదని, ప్రజా భద్రతకు సంబంధించిన అత్యంత కీలక అంశమని స్పష్టం చేశారు. ఇరిగేషన్ శాఖ సంరక్షణలో ఉన్న చెరువు గట్టును కాపాడటం చట్టబద్ధమైన బాధ్యత అని గ్రామ పెద్దలు గుర్తు చేస్తూ, ఇప్పటివరకు తగిన నివారణ చర్యలు చేపట్టకపోవడం వల్లే ఈ ప్రమాదకర



రాయల చెరువు గట్టు భద్రతపై ఇరిగేషన్ శాఖ ఈఈకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. గట్టుపై పెరిగిన ముల్లకంపలు, పెద్ద చెట్లను తక్షణమే తొలగించి, చెట్ల వేర్ల వల్ల బలహీనమైన ప్రాంతాలను గుర్తించి ఇంజినీరింగ్ ప్రమాణాలకు అనుగుణంగా గట్టును బలపరిచే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చెరువు గట్టుపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే ఏదైనా ప్రమాదం సంభవించిన పక్షంలో పూర్తి బాధ్యత సంబంధిత అధికారులదేనని హెచ్చరించారు. అవసరమైతే ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్, ఉన్నత ఇరిగేషన్ అధికారులు, న్యాయస్థానాల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నతుంబళం గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



రాయల చెరువు గట్టుపై పిచ్చి మొక్కలు, చెట్లను పరిశీలిస్తున్న దృశ్యం



సమ్మె నోటీసు ఇస్తున్న ఆశా వర్కర్లు

## అంగన్వాడీ ఉద్యోగుల వేతనాలు పెంచాలి

**కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**

ఐసిడిఎస్ స్కీం నిర్వహణకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి అంగన్వాడీ ఉద్యోగులకు వేతనాలు పెంచాలని కోరుతూ కోసిగి మండల సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉద్యోగులు వాల్మీకి సర్కిల్ నందు ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు రాముడు వీరేష్ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామని బడ్జెట్లో ఐసిడిఎస్ నిర్వహణకు సరిపోవు నిధులు ప్రభుత్వం కేటాయించలేదని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వ విధానం వల్ల గర్భిణీ స్త్రీలు పిల్లలు పౌష్టిక ఆహారానికి దూరమవుతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు .అంతేకాకుండా ఈ స్కీములో పనిచేసే ఉద్యోగులకు వేతనాలు పెంపు కొరకు బడ్జెట్లో ఎటువంటి నిధులు కేటాయించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు .అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనంలో నిర్వహిస్తూ ప్రభుత్వం ఇచ్చే అద్దె సరిపోక అంగన్వాడి ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ ఉద్యోగులకు వేతనాల పెంపుకు బడ్జెట్లో తగినన్ని నిధులు కేటాయించాలని స్కీం నిర్వహణకు తగినన్ని నిధులు కేటాయించాలని అంగన్వాడీ ఉద్యోగులకు యాప్లు అన్ని రద్దుచేసి పని భారం తగ్గించాలని ఐసిడి ఎస్ ను బలోపేతం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు యప్ సిబారాణి లుసమ్మ పద్మ మద్దమ్మ వరలక్ష్మి నాగవేణి నాగలక్ష్మి దేవి శశి తదితరులు పాల్గొన్నారు.




సమావేశమైన బిఎస్‌పి నాయకులు

## రేణుకా యల్లమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాటు

**టీడీపీ నాయకుడు రామకృష్ణ రెడ్డి..**

**కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**

ఈ నెల 7 తేదీ జరుగనున్న కోసిగి గ్రామప్రజల ఇలవేల్పు శ్రీ రేణుకా యల్లమ్మ జాతరను పురస్కరించుకుని అన్ని శాఖలు సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ సోదరుడు రామకృష్ణ రెడ్డి అధికాలకు సూచించారు. .మంగళవారం నాడు కోసిగిలోని పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కుమారి అయ్యమ్మ అధ్యక్షత న జాతర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో అన్ని శాఖల అధికారులతో పాటు, నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామకృష్ణ రెడ్డితహసీల్దార్ వేణుగోపాల్ లు మాట్లాడుతూ జాతర జరిగే 7,8,తేదీలలో భక్తులకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆర్ డబ్ల్యు,ఎస్ ఏఈ తిమ్మరాజుకు సూచించగా సాతనూరు పంపు హౌస్ నుండి క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేస్తామని, అలాగే ట్యాంకర్లు తో నీటిని సరఫరా చేస్తామన్నారు.జాతరలోను, గ్రామంలోనూ నీటి ఎద్దడి లేకుండా చేస్తామన్నారు.అలాగే డాక్టర్ మౌనిక మాట్లాడుతూ.జాతర సందర్భంగా అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అందంగా 108మరో అంబులెన్స్ తెప్పిస్తున్నట్లు తెలిపారు .అలాగే జాతరను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే అదనంగా మందులు కూడా తెప్పించినట్లు ఆమె తెలిపారు.జాతరలో కూడా మెడికాల్ క్యాంప్ ఏర్పాటు చేస్తామని ఆమె అన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రత పై కోసిగి ఇంచార్జ్ కార్యదరి రంగస్వామి మాట్లాడుతూ అదనపు సిబ్బందిని పెట్టి ఎప్పటికి అప్పుడు జాతరలోను, గ్రామంలోనూ శుభ్రం చేయిస్తామని,అలాగే అంటు వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ ను చెల్లించి, ఫాగిగ్ చేస్తామన్నారు.అలాగే విద్యుత్ ఏ ఈ వీరేశ్ మాట్లాడుతూ జాతరలో



జాతర ఏర్పాట్ల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ రెడ్డి

అంగళ్లకు,దేవాలయం కు కావలసినంత విద్యుత్ సరఫరా చేసేందుకు అదనపు ట్రాన్స్ ఫార్మ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జాతర జరిగే రెండు రోజులు ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూస్తామన్నారు.అలాగే ఎస్సై రమేష్ రెడ్డి మాట్లాడుతూ జాతరలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని ఎక్కడికక్కడ పార్కింగ్ ప్లేస్ లు కూడా ఏర్పాటు చేస్తామని,, జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పై అధికారులు అదనపు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. దొంగతనాలు పై దృష్టి సారించి భక్తుల భద్రతే ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు.రథోత్సవం సమయంలో కొంతమంది జేబుదొంగలు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నందున కొంతమంది మఫ్టీ కానిస్టేబుళ్ల తో జాతరలో నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు.పోలీసులు మూడు షిఫ్ట్ లుగా 24 గంటలు బాధ్యతలు నిర్వర్తిస్తామని ఆయన తెలిపారు.అలాగే దేవాలయం దగ్గర పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేస్తామని ఎప్పటికప్పుడు జాగ్రత్తలు గురించి మైక్ ధ్యారా భక్తులకు తెలుపుతూ ఉంటామన్నారు. అలాగే ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి మాట్లాడుతూ జాతరలో అక్రమ మద్యం పై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ రథోత్సవం సమయంలో సంప్రదాయం ప్రకారం దొరల ఇంటి నుండి పూర్ణ కుంభం దేవాలయం కు వచ్చేటప్పుడు దారి లేకుండా ఉంటుందని, పూర్ణ కుంభం వచ్చే దారిలో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు.అలాగే పెద్దలు రామిరెడ్డి ముత్తురెడ్డి,నర్సారెడ్డి అయ్యన్న, వక్రాని వెంకటేశులు, హోలా గుండా కోసిగయ్య లు జాతర ఏర్పాట్లపై వారి, సలహాలు, సూచనలు ఇచ్చారు అనంతరం గ్రామ పెద్దలు, అధికారులు, ఆలయ పూజారులతో కలసి ఎల్లమ్మ జాతర జరిగే ప్రాంతాన్ని పరిశీలించి రామకృష్ణ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం రేణుకా ఎల్లమ్మ ను దర్శించుకున్నారు..ఇందులో దేవాలయం అర్చకులు బసవరాజ్ గౌడ్ చంద్ర గౌడ్ గోవర్ధన్ గౌడ్ ఉమేష్ గౌడ్ , అయ్యన్న ,శేఖర్ గౌడ్ మూర్తిగౌడ్, విజయ్ కుమార్ గౌడ్ గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ రేణుకా ఎల్లమ్మను దర్శించుకున్న రామకృష్ణ రెడ్డి

## జిల్లాస్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం

**ఎమ్మిగనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**

ఎమ్మిగనూరు పట్టణంలో జరిగిన బహుజన సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా స్థానిక సంస్థల సన్నాహక సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ, రాష్ట్ర భాయిచార కన్వీనర్ బోయ రవికుమార్ పాల్గొన్నారు . జిల్లా ఇన్చార్జి గాడి అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గుదిపి సామేలు ఈ కార్యక్రమంలో పాలొన్నారు. రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులు స్థానిక సంస్థ ఎన్నికల గురించి చర్చించారు. జనవరి 29వ తేదీ జరిగిన రాష్ట్రస్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాక సమావేశం గురించి వివరిస్తూ గ్రామస్థాయికి బహుజన సమాజ్ పార్టీని తీసుకెళ్లే విధంగా కార్యాచరణ చేయాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వార్డు, సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, కౌన్సిలర్, ఎన్నికల్లో పార్టీ ఎంత బలంగా ఉంటే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంలో ఎదురుకోవడానికి బలంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామలింగయ్య, దీాఖీ జోనల్ ఇంచార్జ్ బొగ్గుల హనుమన్న, నియోజకవర్గ అధ్యక్షులు బంగారప్ప, ఫయాజ్, యాకోబు, నియోజకవర్గ మండల స్థాయి నాయకులు చంద్ర, బాలు, లక్ష్మన్న, అబ్రహం, మాలపల్లి సుధా, గిరి, చిన్న మహదేవ్ పాల్గొన్నారు.



సమావేశమైన బిఎస్‌పి నాయకులు

**పలువురు నివాళి..**

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**

పెద్దకడబూరు మండల పరిధిలోని ముచ్చిగిరి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, రేషన్ డీలర్ రాముడు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, రాముడు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, ఆర్టీఎస్ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు, టీడీపీ బూత్ యూనిట్ ఇన్ చార్జ తలారి అంజీ, టీడీపీ నాయకులు రాఘవరెడ్డి,



రాముడు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు.

## టీడీపీ నేత రాముడు మృతి

రాముడు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామని మృతుని కుటుంబానికి హామీ ఇచ్చారు. రాముడు మృతి టీడీపీకి తీరని లోటు అని స్పష్టం చేశారు.

**వైసీపీ నేతల నివాళి..**

టీడీపీ నాయకులు, రేషన్ డీలర్ రాముడు మృతదేహానికి గ్రామ సర్పంచ్ హనుమంతు, వైసీపీ నాయకులు సురేష్ గౌడ్, బోయ రామాంజి, మాజీ డీలర్ నాగప్ప, రోగి ఎల్లప్ప, హనుమంతు, ఈ. ప్రకాష్ గౌడ్, రంగన్న పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తరుపున మట్టి ఖర్చుల కోసం రూ. 6000 ఆర్థిక సహాయం అందజేశారు.



మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న వైసీపీ నాయకులు



కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి. టీడీపీ నాయకులు

# కట్నం కోసం వేధింపులు

### భర్త, కుటుంబసభ్యులపై కేసు

**ముద్దనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :** వరకట్నం కోసం వేధిస్తున్నారని రాజుల నాగమల్లేశ్వరి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన సమాచార మేరకు రాజు గురువాయ పల్లె నివాసి తన భర్త అయినా మోరగుడి రామ తులసి రెడ్డి,తో పాటు మా అత్తింటి కుటుంబ సభ్యు లు వరకట్నం కోసం వేధిస్తున్నారని, బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.


నూతనంగా నిర్మించిన చాముండేశ్వరి దేవాలయం

# రేపటి నుంచి చాముండేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం

**రోళ్ల పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :** మండల చెర్లోపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయం లో గురువారం నుంచి రెండు రోజులపాటు చాముండేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమం నిర్వహిస్తునట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.గురువారం సాయంత్రం గంగాపూజ తో మొదలై వీరాగాసే నృత్యం తో అమ్మవారు గ్రామం లో ఊరేగింపు ఉంటుందన్నారు. 6 న శుక్రవారం ఉదయం 5గంటల నుండి 5:30 వరకు ప్రాణప్రాతిస్టాపనఅనంతరం గురుగణపతి ప్రార్ధన, దేవానంది, పంచాగవ్య మేళన, అంకురార్పణ, కళాశ స్థాపన, నవగ్రహ ఆరాధన, అనంతరం మహామంగళరాతి ఉంటుందన్నారు. సాయంత్రం కళాశారాధన, ప్రాణప్రతిష్ట, మంగళారతి, ఆదిత్యాది గణపతి హోమం ఉంటుందన్నారు.భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రాణప్రాతిస్టాపన కార్యక్రమం లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి కృపకు ముగ్దలు కావాలని తెలిపారు.


చాముండేశ్వరి దేవి ప్రతిమ

## టిడిపి ఎంపీలకు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా తేనీటి విందు

**ఢిల్లీ, ఫిబ్రవరి 3 :** లోకసభ స్పీకర్ ఓంబిర్లా పార్లమెంట్‌లోని తన కార్యాలయంలో మంగళవారం సాయంత్రం టిడిపి ఎంపీలకు ఇచ్చిన తేనీటి విందుకు బాపట్ల ఎంపీ లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి ప్రసాద్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఒంగోలు ఎంపీ మాగుంటి శ్రీనివాసులు రెడ్డి, నంధ్యాల ఎంపీ బైరెడ్డి శబరి లతో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓంబిర్లాను టిడిపి ఎంపీలు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా టిడిపి ఎంపీలతో సమావేశమై వ్యక్తిగతంగా వారితో వివిధ అంశాలపై చర్చించారు.


పదవీ విరమణ సభలో హెచ్ఎంపై కవితాగానం చేస్తున్న బాలసాహితీవేత్త గద్వాల సోమన్న

# ఆకట్టుకున్న గద్వాల సోమన్న కవితాగానం

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :** నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న బాలబంధు గద్వాల సోమన్న అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం క్రిస్టిపాడు గ్రామ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు టీ. ఎస్వీ రవికుమార్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయుల గురించి కవితాగానం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. బాలసాహితీవేత్త గద్వాల సోమన్న కవితాగానం అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. కవి గద్వాల సోమన్నను పలువురు శాలువా కప్పి జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కవి గద్వాల సోమన్నకు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

# దువ్వూరులో రింగ్ రోడ్డు నిర్మించాలి

### బిజెపి నాయకులు హరికృష్ణ..

**దువ్వూరు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :** దువ్వూరు గ్రామానికి చుట్టూ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని దువ్వూరు మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన దువ్వూరు మీదుగా ప్రొద్దుటూరు రోడ్డులో రోజుకు వేలాది వాహనాలు, దానిలో భారీ మరియు అతి భారీ వాహనాలు ప్రయాణిస్తున్నాయి. దువ్వూరులో ట్రాఫిక్ ఇబ్బందిగా మారినది. ప్రజల సౌకార్యర్థం ప్రొద్దుటూరు రోడ్డు హైవే పై గల ఆంజనేయ స్వామి గుడి వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం చేయుటకు కృషి చెయ్యవలసినదిగా కోరుచున్నాము. ఇది తక్కువ ఖర్చుతో ఏర్పాటు చేయుటకు వీలున్నది. అలాగే ప్రొద్దుటూరు రోడ్డు నుండి వాసుదేవపురం మీదుగా గుడిపాడు కరెంటు ఆఫీస్ వరకు పోతున్న సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చుటకు కృషి చెయ్యవలసినదిగా కోరుతున్నాము. ఈ రెండు రోడ్లు అభివృద్ధి చెయ్యడం వలన మండల కేంద్రమైన దువ్వూరుకు రింగు రోడ్డు ఏర్పడుతుంది. ఇది దువ్వూరు మండల ప్రజలకు మండల అభివృద్ధికి ఉపయోగ పడుతుందని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు పల్లె సుబ్బారెడ్డి మాజీ అధ్యక్షులు అమ్మిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బాలరంగడు బాలనాగిరెడ్డి, బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

# రైతులకు రీ-సర్వే పట్టా పాసుపుస్తకాల పంపిణీ

### తహసీల్దార్ సంజీవరెడ్డి..

**దువ్వూరు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :** మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో మంగళవారం భూ రీ-సర్వే ప్రక్రియ ముగించుకున్న రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ-సర్వే మొదటి దశ పూర్తయిన గ్రామాల్లో భూ రికార్డుల ప్రక్షాళన జరుగుతోందని తెలిపారు. రికార్డుల్లో ఉన్న తప్పులను సరిదిద్ది, రైతులకు వారి భూములపై పూర్తిస్థాయి హక్కులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ గ్రామసభల ద్వారా రైతుల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే అవకాశం కలుగుతుందని చెప్పారు.రైతుల వద్ద ఉన్న పాత పాసుపుస్తకాలను సేకరించి, వాటి స్థానంలో అత్యాధునిక భద్రతా ప్రమాణాలతో కూడిన కొత్త పుస్తకాలను అందజేస్తున్నట్లు తహసీల్దార్ వివరించారు. దీనివల్ల భవిష్యత్తులో భూ లావాదేవీల్లో ఎటువంటి ఇబ్బందులు ఉండవని, భూ రికార్డులు మరింత పారదర్శకంగా మారుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ సర్వే డిప్యూటీ తహసిల్దార్ కరీముల్లా, వీఆర్వోలు శోభారాణి, మాబు హుస్సేన్, వీఆర్ఏలు మరియు కానగూడూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.


రైతులకు పాసు పుస్తకాలు అందిస్తున్న తహసీల్దార్ సంజీవరెడ్డి

# గ్రామ సంఘాల బలోపేతానికే 'విజన్ బిల్డింగ్' శిక్షణ

**దువ్వూరు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :** గ్రామ సంఘాల నాయకత్వ సామర్థ్యాలను మెరుగుపరచడంతో పాటు, సమాఖ్యల భవిష్యత్ అభివృద్ధికి స్పష్టమైన దిశానిర్దేశం చేయడమే లక్ష్యంగా దువ్వూరు మండల సమాఖ్య కార్యాలయంలో సోమవారం "విజన్ బిల్డింగ్-3" శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో సంఘాలను బలోపేతం చేయడంలో లీడర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నాలుగు రోజుల పాటు సాగే ఈ శిక్షణలో మొదటి రోజున గ్రామ సంఘాల విజన్, లక్ష్యాల రూపకల్పన, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన పాలన మరియు సమస్యల పరిష్కార మార్గాలపై లీడర్లకు సమగ్ర అవగాహన కల్పించారు.కేవలం సంఘాల నిర్వహణే కాకుండా, సామాజిక అభివృద్ధిలో భాగంగా ఆరోగ్యం, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆస్తుల కల్పన, సామాజిక భద్రత మరియు ప్రకృతి వ్యవసాయం వంటి కీలక అంశాలపై వివిధ గ్రూప్ యాక్టివిటీల ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. లీడర్లు తమ అలవాట్లలో మార్పులు చేసుకొని, సమన్వయంతో పనిచేసినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య లీడర్లు, గ్రామ సంఘాల అధ్యక్షులు, వీఓఏలు , కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, సమాఖ్య అకౌంటెంట్ , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న డ్వాక్రా సంఘం లీడర్లు, సభ్యులు

# భూసార పరీక్ష ఆధారంగా సూక్ష్మ పోషకాల పంపిణీ

**ముద్దనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :** భూసార పరీక్షలు ఆధారంగా పంటలో సూక్ష్మ పోషకాలు భూమికి అందించాలని వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని యామవరం రైతు సేవా కేంద్రం పరిధిలోని యామవరం, చింత కుంట గ్రామాల రైతులకు మంగళవారం వ్యవసాయ అధికారి భూ సార పరీక్ష ఫలితాల ఆధారంగా పోలియర్ స్ప్రే చిలేటెడ్ జింకు 12% ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా రాష్ట్రప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు జింకు 12% ప్యాకెట్లను అందిస్తున్నట్లు తెలిపారు.రైతులు తమ పొలాల్లో సాగు చేసిన పంటలకు పిచికారి చేసుకుని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.రైతులు భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకుంటే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి ఎక్కువ ఆదాయం పొందవచ్చును అన్నారు.రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఉచితంగా సూక్ష్మ పోషకాలను అందిస్తున్నట్లు తెలిపారు.అనంతరం సాయిల్ హెల్త్ కార్డ్స్ పొందిన రైతులకు జింకు ప్యాకెట్లను అందించారు.ఈకార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సి.సుధాకర్, సచివాలయ సిబ్బంది శివ కేశవ,లక్ష్మణ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.


పోలియర్ స్ప్రే చిలేటెడ్ జింకు 12% ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి


మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి

# గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

### రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు ఈ.వెంకటప్ప ..

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :** గుత్తి మండలం పి యర్రగుడి గ్రామంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో మంగళవారం రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు ఈ.వెంకటప్ప సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ హాజరైనారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు ముందుగా పి .యర్రగుడి గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. గిరిజన సంక్షేమ శాఖ ఏర్పాటు చేసినటువంటి సమీక్ష సమావేశంలో పాల్గొని రాష్ట్ర స్టేట్ కమిషనర్ మెంబర్ పీవీపీ వెంకటప్ప ని సన్మానించడం జరిగినది .అనంతరం ఎమ్మెల్యే జయరాం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాష్ట్రంలో పెద్దపీట వేసే పార్టీ ఏదైనా ఉంది అంటే అలాగే కష్టపడి పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తించగల పార్టీ ఏదైనా మన రాష్ట్రంలో ఉంది అంటే మన తెలుగుదేశం పార్టీని అని దానికి నిదర్శనంగా మన గుంతకల్లు నియోజకవర్గం గుత్తి మండలం గ్రా యర్రగుడి గ్రామానికి చెందినటువంటి నా సోదరుడు వెంకటప్పకి రాష్ట్ర ఎస్టీ కమిషనర్ మెంబర్ గా పదవి రావడం నాకు మరియు మన గుంతకల్లు ప్రజలందరికి చాలా సంతోషకరంగా ఉంది అని తెలియజేశారు అలాగే పీవీపీ వెంకటప్ప కు శుభాకాంక్షలు తెలిపారు.

పీవీపీ వెంకటప్ప మాట్లాడుతూ ముందుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి విద్యాశాఖ మంత్రివర్యులు మరియు ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ అలాగే గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం కు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు . గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ప్రభుత్వం అమలు చేయుచున్న సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తీసుకెళ్లడానికి మరింత బాధ్యతగా పని చేయాలన్నారు


సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం


ఎస్టీ కమిషన్ సభ్యుని సత్కరిస్తున్న టిడిపి నాయకులు సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం


మట్కారాయుళ్లను అరెస్టు చేసిన పోలీసులు

# ముగ్గురు మట్కారాయుళ్ల అరెస్టు

### రూ.40 వేలు నగదు స్వాధీనం ..

**ముద్దనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :** స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ముగ్గురు మట్కా నిర్వాహకులను పోలీసుల అరెస్టు చేసి వారి వద్ద నుండి 40 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల సమాచారం మేరకు ఒక రూపాయి 80 రూపాయలు ఇస్తామంటూ ఆశ చూపించి ప్రజలను తప్పు దారిలో నడిపించేందుకు మట్కా నిర్వాహకులు ఉన్నట్లు సమాచారం తెలియడంతో మంగళవారం సాయంత్రం సీఐ నగేష్ బాబు ఆదేశాలతో హుటాహుటిన ఎస్సై మొయిద్దీన్ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి మట్కా నిర్వహణకు ప్రధాన సూత్రధారి అయిన మహబూబ్ బాషా ను మరో ఇరువురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న నగదును మట్కా, నిర్వహణకు ఆధారంగా ఉన్న సమాచారాన్ని సేకరించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.


పన్ను వసూళ్లను పరిశీలిస్తున్న డిఎల్‌పిఓ నూర్జహాన్

# పంచాయతీ పన్నులు నూరు శాతం వసూలు చేయాలి

### డిఎల్‌పిఓ నూర్జహాన్ ..

**ముద్దనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :** మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో నూరు శాతం పన్నులు వసూలు చేయాలని డి ఎల్ పి ఓ నూర్జహాన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయమునకు విచ్చేసిన ఆమె మాట్లాడుతూ 2025బి2026 సంవత్సరములకు సంబంధించి ఇంటి పన్ను, ఇతరత పంచాయతీనీ అభివృద్ధి బాటలో నడిపే టాక్స్ లు ఈనెల 15 వ తేదీ లోపల 100% వసూలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఇంటి పన్నులు,పన్నేతర పన్నులు కొత్తకోటల వీధిలో వసూలు చేస్తున్న పంచాయతీ సిబ్బందిని,గ్రామ సచివాల సిబ్బందిని అభినందించారు ఈ సందర్భంగా డిఎల్పిఓ మాట్లాడుతూ ఇంటి పనులు ఫోన్ పే ద్వారా మాత్రమే కట్టవలయునని ఎవరు నగదు రూపంలో కట్టకూడదని ప్రజలతో, అలాగే ప్రజలతో అధికారులు సాధ్యమైనంతవరకు నగదు రూపంలో కాకుండా ఫోన్ పే ద్వారా కానీ పంచాయతీ ఇంటి పన్నుల వసూలు కోసం ఏర్పాటుచేసిన యాప్ ద్వారా గాని చెల్లించేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కే వీరభద్రుడు పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ, సచివాలయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు

# దొడ్డన్న శెట్టి సేవలు అభినందనీయం

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 3 :** గొప్ప సంఘ సంస్కర్త బెంగళూరు నగరానికి చెందిన గాండ్ల వర్గానికి చెందిన దొడ్డన్న శెట్టి సేవలు అభినందనీయమని రామకుప్పం గాండ్ల సంఘ నేతలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆటో సైకిల్ వద్ద ఆయన 186వ జయంతిని పురస్కరించుకొని కేక్ కతరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘ నేతలు మాట్లాడుతూ బెంగళూరు నగరంలో గాండ్ల కులస్తుల పేద విద్యార్థులకు ఉచితంగా విద్యాలయాలు, హాస్టల్లో భోజనాలు, మౌలిక వసతులు కల్పించారన్నారు. ఈనాటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంఘ సభ్యులు పాల్గొన్నారు.


దొడ్డన్న శెట్టి జయంతి జరుపుకుంటున్న గాండ్ల కులస్తులు

# ఛలో పోతిరెడ్డిపాడు పోస్టర్ విడుదల

### నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి..

**ఎమ్మిగనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాయలసీమకు జరిగిన ఘోర అన్యాయానికి నిరసన ఎమ్మిగనూరు ఫిబ్రవరి 5న నిర్వహించనున్న ఛలో పోతిరెడ్డిపాడు" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి అధ్యక్షతనవైఎస్ఆర్సీపీ పార్టీ శ్రేణుల సమక్షంలో పోస్టర్ ఆవిష్కరింయాకె, ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త కె ఎర్రకోట రాజీవ్ మాట్లాడుతూ రాయలసీమ జీవనాధారమైన లిఫ్ట్ ఇరిగేషన్ ఎత్తిపోతల పథకాన్నితెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాకట్టు పెట్టగా,దానికి తలూపి, మౌన సహకారం అందిస్తున్నచంద్రబాబు నాయుడు ప్రభుత్వంలిరాయలసీమ ప్రజలను మరోసారి మోసం చేస్తోందని తీవ్రంగా మండిపడ్డారుప్రజల హక్కుల కోసం నిలబడి పోరాడాల్సిన ప్రభుత్వంలి పక్క రాష్ట్రాల ప్రయోజనాలకు వంగిపోవడం రాయలసీమపై చేసిన ఘోర ద్రోహమని ధ్వజమెత్తారు.నీటి కోసం, హక్కుల కోసం, రాయలసీమ ఆత్మగౌరవం కోసంవైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలోఛలో పోతిరెడ్డిపాడు" ఉద్యమం ఉద్ధృతంగా సాగుతుందని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ బుట్టా రంగయ్య, ముస్లిం మైనార్టీ నాయకు రియాజ్ అహమ్మద్,కడిమెట్ల నాగభూషణం రెడ్డి,జిల్లా మేధావుల ఫారం కార్యవర్గ సభ్యులు అగ్రహారం నాగిరెడ్డి,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వెంకటాపురం బజారి,ఎమ్మిగనూరు మండల ఉపాధ్యక్షులు కందనాతి వేణుగోపాల్ రెడ్డి,మాజీ కో-ఆపరేటివ్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్,జోహ్లాపురం రంగారెడ్డి,33 వార్డు ఇంచార్జ్ వడ్డే వీరేష్,నందవరం మండల యువజన విభాగ అధ్యక్షులు సూర్యప్రకాశ్ రెడ్డి,అబుల్,వెంకటేష్, జాన హరికృష్ణ,వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఛలో పోతిరెడ్డిపాడు పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి, నాయకులు

# బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి అరకొర కేటాయింపులు

### ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం వి రమణయ్య..

**నెల్లూరు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆరోగ్య రంగానికి అరకొర కేటాయింపుల పట్ల ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం వి రమణయ్య నిరసన తెలిపారు. 2017 జాతీయ ఆరోగ్య విధానం ( ఎన్ హెచ్ పి) ప్రకారం 2025 నాటికి ప్రభుత్వ ఆరోగ్య వ్యయం జీడీపీలో 2.5 శాతానికి పెంచాలని వాగ్దానం చేసినప్పటికీ, 2026-27 బడ్జెట్లో కేంద్ర ఆరోగ్య ఖర్చు జీడీపీకి కేవలం 0.27 శాతం మాత్రమే ఉండటం ఘోర వైఫల్యం, కేంద్రం మాట నిలబెట్టుకోలేదు, ఇది ప్రజల ఆరోగ్య హక్కును ఉల్లంఘన చేసినట్టు స్పష్టమవుతోందన్నారు.



మొత్తం కేంద్ర బడ్జెట్లో ఆరోగ్య రంగానికి కేవలం 2.07 శాతం మాత్రమే కేటాయింపులు ఉండటం ఆందోళనకరం, కోవిడ్ తర్వాత వాస్తవ విలువల్లో ఆరోగ్య కేటాయింపులు తగ్గాయి, 2026-27 బడ్జెట్ కేటాయింపులు 2020-21 వాస్తవ ఖర్చుల కంటే కూడా తక్కువగా ఉన్నాయి. గత 5-7 సంవత్సరాలుగా జాతీయ. ఆరోగ్య మిషన్ కేటాయింపులు తగ్గాయి; 2021-22 నుంచి వాస్తవ విలువల్లో 8 శాతం కోత జరిగిందన్నారు.

ప్రజలకు అత్యంత అవసరమైన ఎన్ హెచ్ ఎం , పోషకాహార పథకాలు, పి ఎం ఎస్ ఎస్ వై వంటి ప్రజా ఆరోగ్య కార్యక్రమాలకు తీవ్ర కోతలు విధించబడ్డాయన్నారు. ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడం బదులు, పీఎంజేఏవై వంటి బీమా ఆధారిత ప్రైవేట్ నమూనాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. పీఎంజేఏవైలో ఖర్చులు, అక్రమాలపై సీఏజీ ఆడిట్ హెచ్చరికలు ఉన్నప్పటికీ, బడ్జెట్ కేటాయింపులు భారీగా పెంచడం ఆందోళనకరం అన్నారు. వైద్య పర్యాటక కేంద్రాల పేరిట ప్రజా వనరులను ప్రైవేట్ రంగానికి మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఇది పేదల ఆరోగ్య అవసరాలకు విరుద్ధం, ఔషధ రంగంలో బయోఫార్మా శక్తి ప్రకటన స్వాగతార్హమే అయినప్పటికీ, ఫార్మా పి ఎస్ యు ల పునరుద్ధరణలో అసమానతలు కొనసాగుతున్నాయన్నారు.

రాష్ట్రాలకు కేంద్రం బదిలీ చేసే ఆరోగ్య నిధుల వాటా 2014-15లో 75.9 శాతంనుంచి ప్రస్తుతం 51 శాతానికి (కొన్ని విశ్లేషణల్లో 43 శాతం వరకు) పడిపోయిందని, ఇది అత్యంత ఆందోళనకరం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకిచ్చే నిధుల వాటాలను కేంద్రం క్రమంగా తగ్గించేస్తోంది, ఇది ఆందోళనకరం. ప్రజల ఆరోగ్య సేవల భారం ప్రధానంగా రాష్ట్రాలపై ఉన్నప్పటికీ, కేంద్రం న్యాయమైన నిధులు ఇవ్వడం లేదు. ఆరోగ్య రంగంలో ఆర్థిక వనరుల అతి వ్యాప్తి కేంద్రీకరణ జరుగుతోందన్నారు. .కేంద్ర బడ్జెట్లో ఆరోగ్యానికి కనీసం 5 శాతం కేటాయించాలని, ఆరోగ్య రంగానికి కేటాయింపులను తక్షణమే రెట్టింపు చేయాలని, ప్రజా ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రైవేటీకరణకు ముగింపు పలకాలని, ఎన్ హెచ్ ఎం, పి ఎం ఎస్ ఎస్ వై వంటి ప్రజా కార్యక్రమాలకు పూర్తి నిధులు కేటాయించాలని, రాష్ట్రాలకు న్యాయమైన నిధుల వాటా పెంచాలి.ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ ప్రాధాన్యత కావాలని, లాభాపేక్ష రంగాలకు కాదు, ప్రజారోగ్య వేదిక ఈ బడ్జెట్‌ను తిరస్కరిస్తూ, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆరోగ్య బడ్జెట్ నిధుల కేటాయింపులు రెట్టింపు చేయాలని డిమాండ్ ఆయన చేశారు.

# కుటుంబ సమస్యల పరిష్కారానికి ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్

### జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్..

**పుట్టపర్తి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
కుటుంబాలతో పాటు సమాజంలో పలు సమస్యలు ఎదుర్కొంటున్న గృహిణులు, మహిళలకు చేయూతనివ్వడమే లక్ష్యంగా పుట్టపర్తిలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ తెలిపారు. మహిళా సమస్యల పరిష్కారానికి ఇది అసలైన వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఉదయం పుట్టపర్తి డీఎస్పీ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కౌన్సిలింగ్ కోసం వచ్చే మహిళలకు పోలీసులు అన్ని విధాల అండగా నిలబడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

గ్రీవెన్స్‌లలో రెవెన్యూ సమస్యల తర్వాత కుటుంబ తగాదాల కేసులే ఎక్కువగా నమోదవుతున్నాయని తెలిపారు. బాధిత మహిళలకు సమర్థవంతమైన కౌన్సిలింగ్ అందించేందుకు న్యాయవాది, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, పోలీసు అధికారి, మహిళా ప్రతినిధితో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా పరస్పర అవగాహన పెరిగి, రాజీతో సంతోషంగా జీవించే అవకాశాలు ఉంటాయని చెప్పారు.

జిల్లా కేంద్రంలోని ఈ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ జిల్లాకే ఆదర్శంగా



ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్


కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్

నిలిచేలా మహిళలు, గృహిణులకు భరోసా కల్పిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ కుటుంబ సమస్యల పరిష్కారంలో ఈ సెంటర్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

40 రోజుల క్రితం కదిరిలో ప్రారంభించిన ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌కు ఇప్పటివరకు 27 ఫిర్యాదులు అందగా, అందులో 16 కేసుల్లో భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో వారు సంతోషంగా జీవిస్తున్నట్లు తెలియజేశారని చెప్పారు. ఇటువంటి సత్ఫలితాల దృష్ట్యా జిల్లాలో మరిన్ని కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఇప్పటికే కదిరి, పెనుగొండ, ధర్మవరంలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అవసరమైతే రెండు రోజుల పాటు, అత్యవసర పరిస్థితుల్లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ల ఏర్పాటు కోసం సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వసతులతో కూడిన కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేసిన పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్‌తో పాటు ఆయన బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ విజయ్ కుమార్, సీఐలు శ్రీనివాసులు, సురేష్, ఎస్ఐలు క్రాంతి కుమార్, మల్లికార్జున రెడ్డి, గోపాలకృష్ణ, న్యాయవాదులు అతవు రహిమాన్, జయభారతి, రామిరెడ్డి, ఎన్జీవో ప్రతినిధులు, మహిళలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


వెలుగు కార్యాలయంలో విచారిస్తున్న ఏపీఎం చంద్రశేఖర్

# దీప్తి డ్వాక్రా సంఘం డబ్బులు స్వాహాపై విచారణ

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
యాడికి గ్రామం దీప్తి మహిళా సంఘంలో జరిగిన అక్రమాలపై మొదటి లీడర్ రాజమ్మ , అనిమేటర్ బాలరాజుపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నేపథ్యంలో మంగళవారం ఏపీఎం చంద్రశేఖర్ విచారణ చేపట్టారు. దీప్తి సంఘం 10 మంది సభ్యులు, అనిమేటర్ బాలరాజుని విచారించారు. బ్యాంకు లోన్‌కి సభ్యులు చెల్లించిన కంతులు తక్కువ మొత్తం జమ చేసి స్వాహా చేసిన మొదటి లీడర్ రాజమ్మ 1,98,000 సంఘానికి కట్టాలని ఆదేశించారు. సంఘనికి డబ్బులు జమ చేస్తానని రాజమ్మ ఒప్పుకోవడంతో అందరు సంతకాలు చేశారన్నారు.

# కొండుపల్లి గనిలో అక్రమ మైనింగ్ పేలుళ్లు.

### ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు..

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
పెద్దవడుగూరు మండలం కొండుపల్లిలోని ఇల్లీగల్ మైనింగ్ లో సోమవారం రాత్రి సంభవించిన పేలుళ్లు. భూగర్భ గనిలో అక్రమంగా ఖనిజాన్ని వెలికి తీస్తున్న కొండుపల్లి గ్రామానికి చెందిన బోయ అనిల్. గొల్ల నరేష్ అను ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు అయ్యాయని గుట్టుగా బెంగళూరుకు తరలించిన గని యాజమాన్యం. ప్రమాదం జరిగి 12 గంటలు దాటినా సమాచారం లేని అధికారులు.

# మోహన్ బాబు యూనివర్సిటీపై చర్యలు తీసుకోవాలి

**అనంతపురం రూరల్ (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
విద్యార్థి నాయకులను కిడ్నాప్ చేసిన తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి బౌన్సర్లను అరెస్టు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృధ్వి వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీలో అక్రమంగా ఫీజుల దోపిడీ అరికట్టాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టి వెళ్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ జిల్లా నాయకులు వినోదులను మోహన్ బాబు యూనివర్సిటీ సంబంధించిన బౌన్సర్లు 40 మంది విద్యార్థి నాయకుల పైన దాడి చేసి కిడ్నాప్ చేయడానికి తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటనకు బాధ్యులైన మోహన్ బాబును అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# రాయలసీమ చెవిలో టిడిపి ఫ్లవర్ బొకే!

చంద్రబాబు చేతిలో ఫ్లవర్ బొకే కాదు,అది రాయలసీమ చెవిలో ఫ్లవర్ బొకే.

రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి, జల వనరుల శాఖ మంత్రి, రాయదుర్గం ఎమ్మెల్యే,గారు ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఫ్లవర్ బొకే ఇచ్చి,హంద్రీ-నీవా విస్తరణ మరియు లైనింగ్ పనులకు 3850 కోట్లు మంజూరు చేసి,వాటిని వంద రోజులలో ఖర్చు చేసి,40 టీఎంసిల నీటిని తెచ్చినందుకు చంద్రబాబు చేతిలో ఫ్లవర్ బొకే పెట్టారు.అది చూసిన రాయలసీమ ప్రజలు,ఇది చంద్రబాబు చేతిలో పెట్టిన ఫ్లవర్ బొకే కాదు,రాయలసీమ ప్రజల చెవి లో ఫ్లవర్ బొకే అని చర్చించుకుంటున్నారు. వ్యవసాయం దండగ, వ్యవసాయ ఆదాయం కంటే ప్రాజెక్టుల వ్యయం మిన్న అని బాబు 1996లో మొట్ట మొదట ముఖ్యమంత్రి అయినప్పుడు, ఎన్టీఆర్ 40 టీఎంసిల సామర్థ్యంతో రూపొందించిన హంద్రీ-నీవాను ఐదు టీఎంసీల మంచినీటి ప్రాజెక్టుగా మార్చడానికి అనంతపురం జిల్లాలో శంకుస్థాపన చేసిన విషయం రాయలసీమ ప్రజలు మరిచిపోలేదు. అలాంటి బాబు నేడు ఉన్న ఫలంగా 3850 కోట్లు హంద్రీ-నీవాకు కేటాయించి నప్పుడే ఇందులో ఏదో మతలబు ఉన్నదని రాయలసీమ ప్రజలు అనుకున్నట్టుగానే రాయలసీమ చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా అతిపెద్ద కుంభకోణం జరిగిపోయింది,హంద్రీ-నీవా మాత్రం ఎక్కడి వేసినది అక్కడే ఉండిపోయింది.



హంద్రీ-నీవాకు 2019-20లో 30 టీఎంసీలు, 2020-21లో 35 టీఎంసీలు, 2022-23లో 40 టీఎంసీలు 2023-24లో47 టీఎంసీలు నీళ్లు వచ్చినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. 2012 లోనే అనంతపురం జిల్లాకు నీళ్లు వచ్చినా,ఆ తర్వాత ప్రభుత్వాలు హంద్రీ-నీవా పై ఒక్క నయా పైసా ఖర్చు చేయక పోయినా 40 టీఎంసీల వరకు నీళ్లు వచ్చాయి,అయితే 3850 కోట్లు ఖర్చు పెట్టి మొదటి దశ కాలువ వెడల్పు పనులు పూర్తి చేసి రోజుకు 3850 క్యూసెక్కుల నీరు తీసుకొచ్చామని చెబుతున్నదే నిజమైతే ,మూడు రోజులకు ఒక టీఎంసీ ప్రకారం నెలకు 10 టీఎంసీలు వచ్చి ఉండాలి,జూలై 17న మల్యాల వద్ద పంపింగ్ ప్రారంభమైంది,జనవరి 31 కి 61/2 నెలలు అనగా 195 రోజులు గడిచిపోయింది,ఆ ప్రకారం 65 టీఎంసీలు వచ్చి ఉండాలి కదా?మరి 40 టిఎంసి లే ఎందుకు వచ్చినట్లు, 3850 కోట్లు దేనికి ఖర్చు చేసినట్లు? కాలువ వెడల్పు చేశారా?శుభ్రం చేశారా.

ఈ సారి కృష్ణానదికి మూడు నెలలు వరద వచ్చిన కారణంగానే ఈమేరకు నీళ్లు వచ్చాయి.లేకుంటే వరద 40 రోజులే కొనసాగి ఉంటే 15 టీఎంసీలు కూడా వచ్చి ఉండేవి కాదన్నది సత్యం. అందరిసీ ఆయకట్టు ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వకుండా, ఒక్క చెరువును కూడా పూర్తిగా నింపకుండా,వచ్చిన నీరు ఎక్కడికి పోయిందో చెప్పకపోవడం,తమ కాళ్లకు తామే మొక్కుకొని నూరేళ్ల ఆయుష్షు అని చెప్పుకోవడమే.

హంద్రీ-నీవా పనులలో జరిగిన అవినీతిని కనుమరుగు చేయడానికే ఈ పొగిడింపులు,ఈ బొకేలు. ఈ పొగిడింపులు వీరికే పరిమితం కాకుండా ప్రధానమంత్రి తో కూడా పొగిడించి రాక్షస ఆనందాన్ని పొందుతున్నారు. అనంతపురం జిల్లాలో హంద్రీ-నీవా విస్తరణ పనుల వల్ల జల సంరక్షణ జరిగిందని ప్రధానమంత్రి తో చెప్పించారు.

అదే నిజమైతే,వెయ్యి అడుగులు వేసినా బోర్లలో చుక్క నీరు ఎందుకు పడలేదు? ప్రధానమంత్రి గారు చెప్పినట్లు ఈ నీరు జల సంరక్షణ ఉపయోగపడలేదు, కేవలం పిల్లలు ఈత కొట్టడానికి ఉపయోగపడ్డాయి.వీరి పొగిడింపులకు ఫ్లవర్ బొకేనే సిగ్గు పడింది. ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వకుండా,పండిన ఏ పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా,ఇన్పుట్ సబ్సిడీ,ఇన్సూరెన్స్ ఇవ్వకుండా ఇక్కడి రైతులను ఆత్మహత్యలకు గురిచేసి, రైతులను రారాజులుగా,రాయలసీమను కోనసీమగా మార్చేసినామని సీమ ప్రజా ప్రతినిధులు పౌరుషం చచ్చి నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్నట్లు హంద్రీ-నీవా వెడల్పు పనుల కోసం వెచ్చించిన డబ్బులతో జేబులు నింపుకొని,ఈ అవినీతిలో భాగస్వామి అయిన ముఖ్యమంత్రి గారికి ఫ్లవర్ బొకే ఇచ్చి,తమ అవినీతి మరకలను శుభ్రం చేసుకున్నారు.ఈ పాపం ఇంతటితో పోదని,అవినీతికి పాల్పడి,రైతుల నోళ్లు కొట్టిన వీరు భవిష్యత్తులో కటకటాల పాలు కాక తప్పదని రైతులు కన్నెర్ర చేస్తున్నారు.

**– కెవి రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు,**
**'వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక, అనంతపురం.**

# గేట్స్ ఇంజినీరింగ్ కాలేజ్ విద్యార్థుల క్యాన్సర్ అవగాహన ర్యాలీ

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
గుత్తి పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద గేట్స్ ఇంజినీరింగ్ కాలేజ్ విద్యార్థులు క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మానవహారం రూపంలో నిలబడి, చేతుల్లో కొవ్వొత్తులు వెలిగించి రూపొందించిన ఈ విజ్ఞాన ప్రదర్శన స్థానికుల దృష్టిని ఆకర్షించింది. గాంధీ చౌక్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు విద్యార్థులు శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తూ, క్యాన్సర్‌కు సంబంధించిన జాగ్రత్తలు మరియు నివారణ చర్యలపై పౌరుల్లో అవగాహన పెంచారు. విద్యార్థులు ఈ సందర్భంగా నినదించిన స్లోగన్లు ప్రజల్లో చైతన్యం నింపాయి. "ఆరోగ్యకరమైన జీవనశైలి –



పట్టణంలో కాన్సర్‌కు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న గేట్స్ కళాశాల విద్యార్థులు



పట్టణంలో కాన్సర్‌కు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న గేట్స్ కళాశాల విద్యార్థులు

క్యాన్సర్ నుంచి రక్షణకు తొలి అడుగు", "సమయానికి వైద్య పరీక్షలు – సురక్షిత భవిష్యత్‌కి హామీ", "వ్యాయామం అలవాటు– ఆరోగ్యానికి బాట", "చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి – జీవితం విలువైనది" వంటి సందేశాలు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సామాజిక బాధ్యతను తమ భుజాలపై పెట్టుకుని ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంచుతున్న గేట్స్ ఇంజినీరింగ్ కాలేజ్ విద్యార్థుల ప్రయత్నం స్థానికులకు ప్రేరణగా మారింది. యువత ఇలా ముందుకు వచ్చి సమాజానికి సేవ చేయడం పట్ల పలువురు అభినందనలు వ్యక్తం చేశారు. సామాజిక కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందంజలో ఉండే గేట్స్ ఇంజినీరింగ్ కాలేజ్ మరోసారి తన సేవా భావాన్ని చాటుకుంది.

# పారిశుద్ధ్య కార్మికురాలి నిజాయతీకి సూపర్ స్టార్ కానుక

**చెన్నై (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
తనకు దొరికిన బంగారాన్ని పోలీసులకు అప్పగించిన పారిశుద్ధ్య కార్మికురాలి నిజాయతీని సూపర్ స్టార్ రజనీకాంత్ మెచ్చుకోవడంతో పాటు బంగారు గొలుసును కానుకగా అందించారు. చెన్నై మహానగర పాలకసంస్థలో కార్మికురాలిగా పనిచేస్తున్న పద్మ (50) ఇటీవల తనకు రోడ్డుపై దొరికిన 45 తులాల బంగారాన్ని పోలీసులకు అప్పగించి పలువురు మన్ననలు అందుకున్నారు. తాజాగా ఆమెను అగ్ర కథానాయకుడు రజనీకాంత్ సన్మానించారు.



# ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలి

### ప్రభుత్వ శాఖల సమన్వయంతో శివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం.. ఎవరికీ ఆటంకం లేకుండా వాహనాల పార్కింగ్,, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్..

**శ్రీశైలం (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
శ్రీశైలంలో జరుగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శనం నిమిత్తం వచ్చే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వారికి ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ సంఘటనలు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ పోలీస్ అధికారులను ఆదేశించారు.


పార్కింగ్ ప్రదేశాలను ట్రాఫిక్ ప్రదేశాలను పరిశీలిస్తున్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్


పార్కింగ్ ప్రదేశాలను ట్రాఫిక్ ప్రదేశాలను పరిశీలిస్తున్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్

ట్రాఫిక్ ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు.అనంతరం భక్తులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా తీసుకునే చర్యలలో భాగంగా పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. రింగ్ రోడ్డు వద్ద గల పార్కింగ్ ప్రదేశాలను,ఇజబస్టాండ్, సాక్షి గణపతి, హటకేశ్వరం ,సుండిపెంట గ్రామం నందు లింగాల గట్టు మొదలగుప్రదేశాలలో స్వయంగా పర్యటించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, మరియు లింగాలగట్టు స్నానఘాట్ లను కూడా పరిశీలించి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దర్శనం నిమిత్తం విచ్చేయు భక్తులు పోలీసు వారి సూచనలను పాటిస్తూ తమ వాహనాలను ఇతరులకు ఆటంకం లేకుండా పార్కింగ్ చేసుకోవాలని,రోడ్డుకు ఇరువైపులా ఎట్టి పరిస్థితుల్లో పార్కింగ్ చేయరాదని విజ్ఞప్తి చేశారు


పార్కింగ్ ప్రదేశాలను ట్రాఫిక్ ప్రదేశాలను పరిశీలిస్తున్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్

# కొండమ్మ వాగు చెరువు పరిశీలన

### ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ..

**ఎమ్మిగనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 3 :**
రాయలసీమలో నీటి కొరత లేదని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. అందులో భాగంగానే క్షేత్రస్థాయిలో వాస్తవాలు తెలుసుకుని వెల్లడిస్తున్నామన్నారు. ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామ పరిధిలోని కొండమ్మ వాగు చెరువును ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు, స్థానిక టీడీపీ నాయకులతో కలిసి సందర్శించారు. చెరువులో నీటి లభ్యత, సాగునీటి వినియోగం, సాగు కార్యకలాపాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో నీటి కొరత ఉందని వైసీపీ చేస్తున్న ప్రచారం పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనదే తప్ప వాస్తవాలకు దూరమని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాయలసీమ ప్రాంతంలో ఉన్న కాలువలు, చెరువులు, రిజర్వాయర్లు, లిఫ్ట్ సాగునీటి వ్యవస్థల ద్వారా రైతులకు సరిపడా సాగునీరు అందుబాటులో


కొండమ్మవాగు చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బీవీ

ఉందని పేర్కొన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను వెంటనే పునఃప్రారంభించాల్సిందే అన్న వైసీపీ వాదన, ఇప్పటికే పనిచేస్తున్న పలు సాగునీటి ప్రాజెక్టులను విస్మరించడం తప్ప మరొకటి కాదన్నారు. గత వైసీపీ పాలనలో సాగునీటి పనులను నిలిపివేసి, తరువాత రాజకీయ లాభాల కోసం ఆందోళనలు చేశారని విమర్శించారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతుల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తూ, లిరూ.12,441 కోట్ల విలువైన సాగునీటి పనులను అమలు చేసి, పునరుద్ధరించి, రైతులకు నీటి భరోసా కల్పించిందని తెలిపారు. ఇది నినాదాల రాజకీయమా లేక క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న నీటిమట్టాలు, సాగు భూములా అన్నది ప్రజలే గమనిస్తున్నారని అన్నారు.బిఇది మాటల పోరాటం కాదు ఇది కనిపిస్తున్న నీరు, సాగుతున్న పొలాలు, రైతుల నమ్మకం వర్సెస్ రాజకీయంగా సృష్టించిన కల్పిత సంక్షోభం అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు, కూటమి నేతలు, స్థానిక టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

## తారక్‌తోనే గాడ్ ఆఫ్ వార్



తారక్‌తోనే గాడ్ ఆఫ్ వార్

గాడ్ ఆఫ్ వార్ ..టాలీవుడ్ లో ఈ సినిమా చుట్టూ నడుస్తున్న డిస్కషన్ మరే సినిమాకు ఇటీవల కాలంలో జరగలేదేమో. మొదట ఈ సినిమా అల్లు అర్జున్ హీరోగా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వస్తుందని ప్రకటించారు. కానీ బన్నీ నటించిన పుష్ప తర్వాత సీన్ మారింది. పాన్ ఇండియా మార్కెట్ పై కన్నేసిన బన్నీ తెలుగు దర్శకులతో సినిమా చేసే ఇంట్రెస్ట్ చూపలేదు. దాంతో త్రివిక్రమ్ ఈ కథని ఎన్టీఆర్ చేయాలనీ డిసైడ్ అయ్యాడు. ఎన్టీఆర్ కు కథ చెప్పడం అందుకు ఓకే చెప్పడం కూడా జరిగింది. ఎన్టీఆర్ కూడా కుమారస్వామికు సంబంధించి బుక్ ను చదువుతూ మీడియా కంటపడంతో త్రివిక్రమ్ ? ఎన్టీఆర్ సినిమా ఫిక్స్ అని న్యూస్ హల్ చల్ చేసాయి. యుద్దానికి అధిపతిగా, దైవ స్వరూపంగా తారక్ నటన మరియు ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. ఇంతకుముందు ఎన్నడూ చూడని విధంగా ఒక విజువల్ గ్రాండియర్‌గా త్రివిక్రమ్ ఈ కథను సిద్ధం చేసాడని టాక్ వినిపించింది. కానీ మొన్నామధ్య ఈ సినిమాని అల్లు అర్జున్ చేయాలనుకుంటున్నట్టు బాలీవుడ్ మీడియాతో ఫేక్ ప్రాపగాండా చేశారు. దాంతో అసలు ఈ సినిమా ఎవరితో ఉంటుందా అని కన్ఫ్యూజ్ అయ్యారు సినిమా ప్రేక్షకులు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా అన్ని గందరగోళాల తర్వాత చివరికి తారక్ వద్దకు వచ్చి చేరింది. ప్రస్తుతం ఎన్టీఆర్ చేస్తున్న ప్రశాంత్ నీల్ సినిమా జూన్ 2026 నాటికి పూర్తి కానుంది. ఆ వెంటనే అంటే 'గాడ్ ఆఫ్ వార్ సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ లోపు త్రివిక్రమ్ ప్రస్తుతం చేస్తున్న వెంకీ సినిమా పూర్తి చేసి, ఈ పౌరాణిక చిత్రం కోసం ప్రీ-ప్రొడక్షన్ పనులను పక్కాగా సిద్ధం చేస్తున్నారు. హారిక హాసిని క్రియేషన్స్ మరియు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ సినిమాను పాన్-వరల్డ్ స్థాయిలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాయి.

## పీఆర్‌పై పెద్దగా ఆధారపడను రకుల్ ప్రీత్ సింగ్



బాలీవుడ్‌లో ఎప్పుడూ ఏదోఒక అంశం వైరల్‌గా మారుతూనే ఉంటుంది. ఒకప్పుడు బంధుప్రీతిపై, కొన్ని రోజుల క్రితం వర్కింగ్ అవర్స్ చర్చనీయాంశమైంది. ఇప్పుడు పీఆర్ వ్యవస్థపై అందరూ కామెంట్స్ చేస్తున్నారు. హిందీ చిత్ర పరిశ్రమలో పీఆర్ వ్యూహాలు మరో స్థాయికి చేరాయని పేర్కొంటున్నారు. తాజాగా నటి రకుల్ ప్రీత్ సింగ్ ఓ ఇంటర్వ్యూలో పబ్లిసిటీ సంస్కృతిపై స్పందించారు. 'పీఆర్ వ్యవస్థలు ఒక స్థాయి వరకూ మాత్రమే పనిచేయగలవు. మనం కష్టపడి పని చేసినప్పుడే దానికి తగిన ఫలితం వస్తుంది. గతంతో పోలిస్తే హిందీ చిత్ర పరిశ్రమలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. డబ్బు చెల్లించి ఇతరులపై బురద చల్లుతున్నారు. ఇంత నెగెటివిటీ సృష్టించే వాళ్లకు నిద్ర ఎలా పడుతుంది. వాళ్లకు మనస్సాక్షి ఉండదా అని ఎప్పుడూ అనుకుంటాను. ఇలాంటివారు ఎప్పటికైనా ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. నేను స్వయంగా ఎదిగి ఈ స్థాయికి వచ్చాను. నాకు పీఆర్ అవసరం లేదని అన్నారు. ఇక ఫొటోగ్రాఫర్లపై కూడా రకుల్ అసహనం వ్యక్తంచేశారు. తాను ఒకే జీన్స్‌ను నెలకు ఐదు సార్లు వేసుకుంటానని అన్నారు. ఈ విషయాన్ని కూడా ఫొటోగ్రాఫర్లు పరిశీలిస్తున్నారని, వారికి హద్దు ఉండాలని చెప్పారు. తాను దుస్తులకు అధిక ప్రాధాన్యం ఇవ్వనని తెలిపారు.

# నిజాయితీకి నిలువుటద్దం పద్మ..



**45 తులాల గొలుసు దొరికితే పోలీసులకు అప్పగింత**

**నిజాయితీకి మెచ్చి గొలుసుతో సత్కరించిన తలైవా**

నిజాయితీకి రోజులు లేవని అనే వారికి ఈ ఘటన ఒక మంచి ఉదాహరణ. నిజానికి మీలో ఎవరికైనా 45 తులాల బంగారు గొలుసు రోడ్డుపై దొరికితే ఏం చేస్తారు.. ఎవరు మనల్ని చూడటం లేదుగా అని చూసి, ఆ గొలుసును తీసుకొని జేబులో వేసుకుంటామా లేదా. కానీ ఈవిడ మాత్రం అలా చేయలేదు. తనకు దొరికిన బంగారాన్ని పోలీసులకు అప్పగించిన తన నిజాయతీని చాటుకుంది ఒక పారిశుద్ధ్య కార్మికురాలు. నిజాయితీకి ఉండే పవర్ ఎలాంటిది అంటే.. ఈ విషయం సూపర్ స్టార్ రజనీకాంత్ దృష్టికి వెళ్లింది. అసలు ఏం జరిగిందంటే..చెన్నై మహానగర పాలక సంస్థలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న పద్మ (50) అనే మహిళకు ఇటీవల రోడ్డుపై దొరికిన 45 తులాల బంగారం దొరికింది. వాస్తవానికి ఆమె తనకు దొరికిన ఆ బంగారంపై ఎలాంటి ఆశపడలేదు. నిజాయితీగా తనకు దొరికిన ఆ 45 తులాల బంగారాన్ని పోలీసులకు అప్పగించింది. ఈ క్రమంలో పలువురు స్థానికులు ఆమెను అభినందించారు. తాజాగా విషయం తెలుసుకొని సూపర్ స్టార్ రజనీకాంత్ తన ఇంటికి పిలిచి ఆమెతో ఆప్యాయంగా మాట్లాడి, ఆమెను సన్మానించారు. అనంతరం ఆమెకు సూపర్ స్టార్ రజనీకాంత్ ఒక బంగారపు గొలుసును గిఫ్ట్‌గా ఇచ్చారు. అలాగే భారత తపాలా శాఖ కూడా పద్మ నిజాయితీకి మెచ్చి అరుదైన గౌరవాన్ని అందించింది. ఇటీవల ఆమె ఫొటోతో కూడిన ప్రత్యేక పోస్టల్ స్టాంపును భారత తపాలా శాఖ రిలీజ్ విడుదల చేసింది. దీంతో పాటు ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా ఆమెకు రూ.15 లక్షల ప్రమాద బీమా పాలసీని కూడా ఇచ్చారు. అలాగే ఆమెను అభినందిస్తూ ప్రభుత్వం తరఫున రూ.లక్ష నగదు బహుమతిని చెక్కు రూపంలో అందించారు.ఈ విషయం తెలుసుకున్న లలిత జువెలరీ అధినేత డాక్టర్ ఎం.కిరణ్ కుమార్ కూడా పారిశుద్ధ్య కార్మికురాలు పద్మను వారింటికి పిలిపించి ఘనంగా సత్కరించారు. ఆమెకు శాలువా కప్పి సత్కరించడమే కాకుండా, ఒక వెండి పళ్ళాన్ని కానుకగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'లక్షల విలువైన బంగారం దొరికినప్పుడు మనసు చలించకుండా ఉండటం సామాన్యమైన విషయం కాదు. పద్మ వంటి వారు సమాజానికి ఆదర్శప్రాయులు' అని కొనియాడారు.

## రెయిన్ మ్యాన్ అంటూ ఆటపట్టించేవారు: మాధవన్



ఇటీవల 'ధురంధర్'లో కనిపించి ఆకట్టుకున్న నటుడు మాధవన్.. ఆ సినిమా షూటింగ్‌లో అందరూ తనను 'రెయిన్ మ్యాన్' అని పిలిచేవారని తెలిపారు. తాను ఎప్పుడు సెట్‌కు వెళ్లినా వర్షం పడేదని అందుకే అందరూ తనను అలా పిలిచేవారని చెప్పారు. ఆ సినిమాలో ఎక్కువ సన్నివేశాలు ఎండ లేకుండా తెరకెక్కించినవేనని.. అవే సినిమాకు మరింత అందానిచ్చాయని తెలిపారు. ఇకపోతే తన గ్యాప్‌పై ఆయన వివరాఉల పంచుకున్నారు. విశ్రాంతి అవసరం అనిపించి నాలుగేళ్లు విరామం తీసుకున్నట్లు నటుడు మాధవన్గ÷ప్పారు. 2011 నుంచి 2015 వరకూ విరామం తీసుకున్న ఆయన 2016లో 'సాలా ఖదూస్'తో తిరిగి అలరించడం ప్రారంభించారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి పంచుకున్నారు.

'నేను చేస్తున్న పనిపై నిరాశ కలిగింది. అందుకే కొన్ని రోజులు విరామం తీసుకోవాలని భావించా. నాలుగేళ్లు చిత్ర పరిశ్రమకు దూరంగా ఉన్నాను. కనీసం ప్రకటనల్లో కూడా నటించలేదు. దేశంలో పర్యటించాను. గడ్డం పెంచుకొని చెన్నై చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు భారత్‌లోని ఎన్నో అందమైన ప్రదేశాలకు వెళ్లాను. అక్కడ రిక్షా వాళ్ల దగ్గరనుంచి ప్రతిఒక్కరితో మాట్లాడాను. వాళ్ల జీవనశైలి, వారిని ఇబ్బందిపెట్టే విషయాల గురించి తెలుసుకున్నా. ఆ నాలుగేళ్ల పర్యటన నాకు జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పింది' అని మాధవన్ అన్నారు. విరామం తర్వాత చేయాలనుకున్న పాత్రలపై మరింత స్పష్టత వచ్చిందని మాధవన్ అన్నారు. తాను తిరిగి వచ్చిన తర్వాత ఇండస్ట్రీలో కొందరు దర్శక నిర్మాతలకు ముందుచూపు లేదని తెలుసుకున్నట్లు చెప్పారు. అప్పటి నుంచి కొత్త దర్శకులను వెతుకున్నట్లు వెల్లడించారు.


## శరవేగంగా వారణాసి మూవీ షూట్




రైట్స్ కోసం డిస్ట్రిబ్యూటర్ల క్యూ అంటూ వార్తలు

బాహుబలి, ఆర్ఆర్ఆర్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయి దాటి పాన్ వరల్డ్ రేంజ్‌కి దూసుకువెళ్లారు దర్శకధీరుడు రాజమౌళి. ప్రస్తుతం ఆయన దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'. ఈ చిత్రంలో హీరోయిన్‌గా హాలివుడ్ బ్యూటీ ప్రియాంక చోప్రా నటిస్తుండగా, మలయాళ హీరో పృధ్వి రాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే తాజాగా ఈ సినిమా గురించి ఒక న్యూస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ప్రస్తుతం 'వారణాసి' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా షెడ్యూల్ హైదరాబాద్‌లోని కోకాపేట, అల్యూమినియం ఫ్యాక్టరీ పరిసరాల్లో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో మహేశ్ బాబు- ప్రియాంక చోప్రాపై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు టాక్. ఈ షెడ్యూల్ క్లోజ్ అయిన వెంటనే, చిత్ర బృందం జార్జియా వెళ్లడానికి రడీ అవుతుందని సమాచారం. ఇదే టైంలో ఈ సినిమా డిస్టిబ్యూషన్ రైట్స్ కోసం డిస్టిబ్యూటర్లు క్యూ కడుతున్నారని సినీ సర్కిల్‌లో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఏపీ, తూర్పు గోదావరి ఏరియాకు రూ.18 కోట్ల ఆఫర్ చేస్తున్నట్లు ట్రేడ్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. నిజానికి ఈ రేంజ్‌లో భారీ ఆఫర్లు వచ్చినా తక్షణమే బిజినెస్ స్టార్ట్ చేసేందుకు జక్కన్న టీమ్ ఆసక్తిగా లేదని సమాచారం. ఎందుకంటే బాహుబలి, ఆర్ఆర్ఆర్ తరహాలోనే వారణాసి మూవీ విషయంలో కూడా రాజమౌళి స్ట్రాటజీ ఉంటుందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అందుకే వారణాసి సినిమా పూర్తయ్యాకే పూర్తి స్థాయి మార్కెట్ వ్యూహంతో డిస్టిబ్యూషన్‌కు వెళ్లాలని రాజమౌళి టీం ప్లాన్ అని చెబుతున్నారు.

## నిషేదిత ప్రాంతంలో డ్రోన్ వినియోగం .. కేసు




ముంబైలోని హై-సెక్యూరిటీ జోన్‌లో నిబంధనలకు విరుద్ధంగా డ్రోన్ కెమెరాను ఉపయోగించినందుకు గాను బాలీవుడ్ మూవీ 'ధురంధర్ 2' చిత్ర బృందంపై ముంబై పోలీసులు కేసు నమోదు చేశారు. దక్షిణ ముంబైలోని పోర్ట్ ప్రాంతంలో ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా డ్రోన్‌ను వినియోగించినందుకు చిత్ర లొకేషన్ మేనేజర్ రింకూ రాజ్‌పాల్ వాల్మీకిపై పోలీసులు ఎఫ్ఐఆర్ దాఖలు చేసినట్లు సమాచారం.గత మూడు రోజులుగా ముంబై ఫోర్ట్ ప్రాంతంలో 'ధురంధర్ 2' షూటింగ్ కొనసాగుతుండగా, చిత్ర బృందం ఈ చారిత్రాత్మక ఫోర్ట్ ప్రాంతాన్ని పాకిస్తాన్‌లోని ఒక పాత వీధిని తలపించేలా సెట్ వేసింది. ఫిబ్రవరి 1న జరిగిన షూటింగ్‌లో ప్రముఖ బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ కూడా పాల్గొన్నారు. ఆ సమయంలోనే నిబంధనలకు విరుద్ధంగా గాలిలోకి డ్రోన్‌ను ఎగురవేయడం పోలీసుల దృష్టికి వచ్చింది. అయితే ముంబైలోని పోర్ట్ ప్రాంతం ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్థిక సంస్థలకు కేంద్రం కావడంతో ఇక్కడ భద్రతా కారణాల దృష్ట్యా డ్రోన్ల వినియోగంపై కఠినమైన ఆంక్షలు అమలులో ఉన్నాయి. అలాగే డ్రోన్ ఎగురవేయడానికి ముందు తీసుకోవాల్సిన తప్పనిసరి అనుమతులను చిత్ర యూనిట్ తీసుకోలేదని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. దీంతో వెంటనే స్పందించిన పోలీసులు లొకేషన్ మేనేజర్‌కు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టారు. ఈ ఘటనలో ఎవరినీ అరెస్టు చేయనప్పటికీ, భద్రతా నిబంధనల ఉల్లంఘనపై కేసు దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు స్పష్టం చేశారు. హై-సెక్యూరిటీ జోన్లలో షూటింగ్ జరుపుకునేటప్పుడు చట్టపరమైన అనుమతులు కచ్చితంగా పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.